
సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com
బుధవారం 24 ఏప్రిల్ 2024
పేజీలు 12


సివిల్ సర్వీసెస్ విజేతలు (6 లో... )



# పోటీ పరీక్షల్లో అసలు పోటీ ఎంత...?

General English (4లో) ★ ఇండియన్ పాలిటీ (10లో)


DSC/TET ENGLISH (7, 8లో)


జనరల్ సైన్స్ (3లో... )


తెలంగాణ జాగ్రఫీ (5లో)

APPSC/TSPSC
Group I,II
Exams Special


# పోటీ పరీక్షల్లో అసలు పోటీ ఎంత..?

**ఒక పక్క దేశం మొత్తంగా పార్లమెంటు ఎన్నికల హడావుడి. మరోపక్క రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం. ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి. మొత్తం మీద వాతావరణం అన్ని రకాలుగా వేడిగా ఉంది. ఒకపక్క వేసవి వేడి, మరోపక్క మైకుల కాన్వాసు జోరు.. ఈ రెండు కలిసి జనజీవనంపై విస్తృత ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో సమాజానికి వెన్నుముక అయిన యువత పోటీ పరీక్షల ప్రిపరేషన్‌కి తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒకపక్క గ్రూప్-2 మెయిన్స్ రాయడానికి వేలమంది యువత అహర్నిశలు శ్రమిస్తుండగా, గ్రూప్-1 మెయిన్స్‌కి కూడా పోటీ తీవ్రత ఉంది. అలానే తెలంగాణా రాష్ట్రంలో గ్రూప్-1, గ్రూప్-2 ప్రిపరేషన్‌లో యువత బిజీగా ఉన్నారు. అయినా ప్రిపరేషన్ కొంత అసౌకర్యానికి లోనవుతూనే ఉంది.**

సాధారణంగానే యువత అనగానే ఒక ఎమోషన్‌తో ఉంటారు. వయసురీత్యా అది సహజం. కానీ పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యేటపుడు ఎమోషన్‌ని కొంత తగ్గించుకోవాల్సి ఉంది. అనుకున్న విధంగా ఎన్నికలు రావడం, వీనిలో మునుపెన్నడు లేని రీతిలో ప్రతివారు ఈ ఎన్నికలను తమ పర్సనల్‌గా తీసుకోవడం, తమ కుటుంబాలతో విస్తృతంగా చర్చకు పెట్టటం వల్ల సహజంగానే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు డిస్ట్రబ్ అవుతున్నారు. ఆ.... ఇంకా నాలుగు నెలలకి పైబడి కదా! మెయిన్స్ పరీక్షలు, అపుడు చూద్దాంలే! మళ్ళీ మరోసారి మెయిన్స్ వాయిదా వేయకపోతారా? అనేది ఆంధ్రాలోని పోటీ పరీక్షల పరిస్థితి. ఇటీవల నేను పెట్టిన ఒక చిన్న వాట్సప్ సర్వేలో సీరియస్‌గా ప్రిపేరవుతున్న ఉద్యోగార్థులు వందమందిలో 15మంది మాత్రమే ఉన్నారు. ఈ 15% పరీక్షలు జరిగినా, జరక్కపోయినా, వాయిదాలు పడినా ఒకటే ఆశావాదంతో చదువుతుంటారు.

ఈ 15%+మందే రేపు జాబ్ కొడతారు. ప్రిలిమ్స్ క్లియర్ అయింది అనేది గొప్పకాదు, మెయిన్స్ కొట్టిచూడు అనేది వీరి నినాదం.

ఎ.పి.లో గ్రూప్-2 ప్రిలిమ్స్ దాటుకొని మెయిన్స్‌కు ప్రిపేరవుతున్నవారు పేరుకు 90వేల మంది ఉన్నా, కఠినశ్రమ మాత్రం చేస్తుంది 5% మాత్రమే అంటే మీరు నమ్మరు, కాని ఇది నిజం. ఎందుకంటే ఎవరి ఆలోచనా ధోరణులు వారికి ఉన్నాయి. ప్రిలిమ్స్‌లో ఎలాగోలా గట్టెక్కిన కొంతమంది మెయిన్స్‌లో ఇదే మ్యాజిక్ రిపీట్ అవుతుందని అనుకోవద్దు. మనం వేయి ఉద్యోగాలలో ఒక ఉద్యోగ సాధనకు మెయిన్స్‌లో 90వేల మందితో పోటీ బరిలో ఉన్నాం. గట్టి పోటీ ప్రారంభమైనది ఇక్కడే. ఆ పోటీ కూడా 90 వేల మంది కాదు. కాసేపు మనం



వాస్తవాన్ని అంగీకరించగలిగితే ఐదు వేలమందితో మాత్రమే పోటీ.

**ఆ ఐదువేల మంది ఎలా ఉన్నారంటే........?**

1. మెయిన్స్‌లోని పాఠ్యాంశాలను సమగ్రంగా చదువుతూ ఉండడం.
2. అర్థం చేసుకోవడం, ఒక అభిప్రాయానికి రావడం, కంపేరిటివ్ చేసుకోవడం
3. జాబ్ కొట్టేది తరువాత, ముందు చదవడం, సబ్జెక్టు నేర్చుకోవటం
4. సీనియర్ ఫ్యాకల్టీ పుస్తకాలు, పాఠాలు వినడం
5. సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉండడం.
6. తనకు కావల్సిన మేరకే సోషల్ మీడియా నుండి తీసుకోవడం
7. ముఖ్యంగా కాన్సెప్ట్‌తో కూడిన సబ్జెక్టుని చదవడం.

ఇలా చేసినపుడు పోటీ మరి ఆ ఐదు వేలమందిలోనే ఉండక 90వేల మధ్యన ఉంటుందా? చెప్పండి?

ఇంకా గ్రూప్-2 మెయిన్స్‌కు దాదాపుగా 100 రోజుల సమయం ఉంది. ఒక్కో సబ్జెక్టుకి 25 రోజులు వేసుకున్నా నాలుగు సబ్జెక్టులకు నాలుగు పాతిక రోజులు వెరసి 100 రోజులు. ఆల్రెడీ మీరు ప్రిలిమ్స్ కన్నా ముందే మెయిన్స్‌కి చాలావరకు ప్రిపేర్ అయి ఉంటారని అనుకుంటున్నాను. నిజానికి మనకు గ్రూప్-2 సిలబస్ గత సంవత్సరం ఏప్రిల్ 27, 2023న వచ్చింది. నేటికి అంటే సరిగ్గా సంవత్సరం. అంటే ఈ ఏప్రిల్ 27, 2024 నాటికి సంవత్సరం అవుతుంది. కనుక సంవత్సర కాలం గ్రూప్-2 ప్రిపరేషన్‌కి చాలా ఎక్కువ కదా! అయినా ఇంకా, ఏప్రిల్ 27,2024 తర్వాత కూడా ఇంకా మనకు మూడు నెలల (మే, జూన్, జులై) సమయం ఉంది. మెయిన్స్ ఎగ్జాం జులై 28, 2024 కనుక ఇంతకు నేను చెప్పేది ఏమంటే, సంవత్సరకాలం దాటి ఇంకా మూడు నెలలు ఉన్న సమయాన్ని అయినా మంచిగా ఉపయోగించుకోండి అంటున్నాను.

నాకు తెలిసిన ఓ 10మంది ఉద్యోగార్థులున్నారు. ఈ 100 రోజుల సమయం ముఖ్యం కాబట్టి వాళ్ళు పట్టణాలను వీడి, రాజకీయహోరులకి దూరంగా కోనసీమలోని ఒక పచ్చటి పల్లెటూరికి వెళ్ళి అక్కడ ఒక ఇల్లుని అద్దెకు తీసుకొని హాయిగా, సంతోషంగా చదువుతున్నారు. ఆ కొబ్బరిచెట్ల మధ్యన మన ఎ.పి. హిస్టరీ లైవ్ క్లాసులు కూడా వింటూ నోట్స్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. ప్రిపరేషన్‌లో ప్రశాంతత ఉండాలి లేదా అశాంతి రాజ్యమేలుతుంది. కనుక శాంతిని వెతుక్కుంటూ ఈ పదిమంది స్నేహితులు ఖుషల్లాగా దూర తీరాలకు వలస వెళ్ళిపోయారు. మీరు కూడా ప్రిలిమ్స్ పాసయ్యారు కదా! మీకూ ఇలా కుదురు తుందేమో చూడండి.

నేను అంటాను, ఉన్నవి వేయి ఉద్యోగాలు అనుకుందాం! ప్రిలిమ్స్ పాసయ్యాము. మెయిన్స్‌కి సీరియస్‌గా కూర్చుందాం! ఒక గట్టి ప్రయత్నం చేద్దాం! తర్వాత సంగతి తర్వాత. గెలిస్తే రికార్డులు సృష్టిస్తాం, లేదనుకోండి అనుభవాన్ని పొందుతాం. ఆ అనుభవం రాబోయే మీరు సాధించే అనేక విజయాలకి నాందీ భూతం అవుతుంది. అంతేగాని అదీ చేయం.... ఇదీ చేయం అంటూ భీష్మిస్తే వయసు అయిన కొద్దీ ఏం చేయగలం? కనుక మన ప్లాన్-ఎ ఇప్పుడు గట్టిగా గ్రూప్-2 మెయిన్స్ రాయడం. ఇదే ఇప్పుడు మీ ఆలోచన, శ్వాస, ఆశ. ఫలితాల తర్వాత సంగతి తర్వాత. దాని గురించి ఇప్పుడెందుకు? అప్పుడు చూద్దాం ప్లాన్-బి గురించి. బతకడానికి అనుభవం కావాలి కానీ భయం కానే కాదు. భయ పడుతూ కూర్చుంటే బతకలేము. తప్పో ఒప్పో చేసి చూడు. గెలుపైతే నిన్ను ముందుకు నడిపిస్తుంది. ఓటమి పాలయితే ఆ తరువాత ఏమిచేయాలో నేర్పిస్తుంది.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

మొన్నా మధ్య నేను ఎపి హిస్టరీలోని విష్ణుకుండినుల టాపిక్‌లో కాన్సెప్ట్‌తో కూడిన ఒక పది ప్రశ్నలు సోషల్ మీడియాలో పెట్టటం జరిగిండిది. చాలామంది మూడు ప్రశ్నలకే జవాబులు గుర్తించగలిగారు ఫలితాలు వచ్చి దగ్గర దగ్గర 20 రోజుల పైబడి అయింది. మరి చదవాలి కదా! ఆ 10 ప్రశ్నలు మీకు కూడా ఇక్కడ ఇస్తున్నాను. 10లో 5 ప్రశ్నలకి జవాబులు గుర్తించండి. మీ ప్రిపరేషన్ సవ్యమార్గాన ఉన్నట్లే.

## గ్రూప్-2 మెయిన్స్ — ఎ.పి. హిస్టరీ కాన్సెప్ట్‌తో కూడిన ప్రశ్నలు

**1. విష్ణుకుండినులకు చెందిన అనేక శాసనాలు సంస్కృత భాషలో ఉన్నాయి. కాగా ప్రాచీన ఆంధ్రదేశంలో మొట్టమొదటిగా సంస్కృతాన్ని అధికార భాషగా రాజభాషగా చేసినవారు విష్ణు కుండినులు. అయితే వీరికి చెందిన ఈ సంస్కృత శాసనాలలో చాలాచోట్ల శ్రీపర్వతం అని రాయబడి ఉన్నది. కాగా శ్రీ పర్వతాన్ని దాని ఉనికిని గుర్తించండి?**

1. నాగార్జున కొండ ప్రాంతం
2. అమరావతి నదిలోయ ప్రాంతం
3. ధరణికోట దాని పరిసర ప్రాంతాలు
4. శ్రీశైలం, దాని చుట్టుప్రక్కల నల్లమల ప్రాంతం.

**2. విష్ణుకుండినులు బ్రాహ్మణులు మరియు వైదిక మతస్తులు అయితే, ఈ రాజవంశంలోని రాజులలో మొదటి గోవంద వర్మ అధికారికంగా తాను ఏ మతస్తుడనని చెప్పుకున్నాడు?**

1. శైవం 2. బౌద్ధం
3. వైష్ణవం 4. జైనమతం

**3. మంత్రిపరిషత్ నిర్ణయం మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా విష్ణుకుండిన సింహాసనాన్ని అధిష్టించిన ఏకైక రాజుని గుర్తించండి?**

1. ఇంద్రభట్టారక లేదా మంచన భట్టారకవర్మ
2. మొదటి మాధవ వర్మ
3. మూడవ మాధవ వర్మ
4. విక్రమేంద్రవర్మ

**4. శత్రు దండయాత్రల వల్ల రాజధాని లేకుండానే రాజ్యాన్ని పాలించిన ఏకైక విష్ణుకుండిన రాజుని**



**గుర్తించుము?**

1. మంచన భట్టారక వర్మ
2. గోవింద వర్మ
3. రెండవ మాధవ వర్మ
4. అపరాజిత వర్మ

**5. విష్ణుకుండినుల అత్యున్నత పరిపాలన విధానంలో మనకు స్పష్టంగా కొట్టొచ్చినట్లు కనపడే అంశాన్ని గమనించండి?**

1. కేంద్రీకృత పాలన
2. వంశపారంపర్యపు పాలన
3. భూస్వాముల ఆధారిత పరిపాలన
4. రాచరికపు నియంతృత్వ పరిపాలన

**6. విష్ణు కుండినులు కాలంలో చక్రవర్తులు బ్రాహ్మణులకు భూములను దానంగా ఇచ్చేవారు. వీటిని అగ్రహారాలు అని పిలిచేవారు. అంతేకాదు, ఈ అగ్రహారాలు చక్రవర్తి ఆర్థిక విధానంలోని పన్నుల మినహాయింపుని కూడా పొందేవి. ఈ వాక్యం మనకు సూచించే అంశాన్ని గుర్తించండి.**

1. విష్ణుకుండినులు తాము బ్రాహ్మణులు కనుక తమ బ్రాహ్మణులకు భూములను ఇవ్వడం హోదాకు సంబంధించిన అంశం.
2. గౌరవ సూచకం
3. కొండలుగా గుట్టలుగా అడవులతో కూడిన భూములను శీతాక్షేత్రాలుగా మారుస్తారని ఆశపడడం
4. ఈ భూముల మీద వచ్చే ఆదాయంతో సామాజిక వ్యవస్థలో సనాతన ధర్మం కాపాడబడుతుందని చక్రవర్తుల ధ్యేయం.

**7. విష్ణుకుండినులకు చెందిన ప్రముఖ గుహాలయాలు ఈ క్రింది వానిలో ఏవి?**

1. బేతంచెర్ల
2. భైరవకోన 3. బిల్లాస్వర్గం
4. బెలూన్ గుహలు

**8. శయనిస్తున్న విష్ణుమూర్తి అవతారం చెక్కబడి ఉన్న విష్ణుకుండినులుకు చెందిన గుహాలయం ఎక్కడ ఉన్నది?**

1. ఉండవల్లి
2. అక్కన్న మాదన్న గుహలు విజయవాడ
3. మొగల్రాజపురం గుహలు, విజయవాడ
4. భవాని గుహలు, మంగళగిరి

**9. విజయోత్సవ సంవత్సరములు ఇది తొలి తెలుగు వాక్యం. ఇది విష్ణుకుండినుల కాలంలో విక్రమేంద్ర వర్మ అనే రాజు ఒక శాసనంలో రాయించాడు. ఆ శాసనం పేరేది?**

1. మార్టూరు శాసనం
2. చిక్కుళ్ళ తామ్ర శాసనం
3. కీసరగుట్ట శాసనం
4. కరంధక శాసనం

**10. విష్ణుకుండినుల అధికార చిహ్నం పంజా ఎత్తిన సింహం కాగా విష్ణుకుండినుల తొలి అధికారిక రాజచిహ్నం లేదా లాంఛనం ఏది?**

1. మోపురము కలిగిన ఎద్దు
2. వరాహం 3. ఉదయిస్తున్న సూర్యుడు
4. శ్వేతఛత్రం

**జవాబులు :**

1)4, 2)2, 3)1, 4)1, 5)3, 6)4, 7)2, 8)1, 9)2, 10)1

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# జనరల్ సైన్స్

**1. పర్యావరణ అనుఘటకాలకు సంబంధించి నిర్జీవ అనుఘటకలలో భౌతికపరమైనటువంటి అంశాలు ఈ క్రింది వాటిలో ఏవి?**
a. గాలి, నీరు  b. నీరు, నేల
c. కాంతి, ఉష్ణము  d. వృక్షాలు, జంతువులు
1. a ,b మాత్రమే  2. b, c మాత్రమే
3. c,d మాత్రమే  4. ఏదికాదు

**2. ఈ క్రింది వాటిలో సరికాని అంశాలను గుర్తించండి?**
1. పర్యావరణం అనే పదాన్ని ఇంగ్లీషులో ఎన్విరాన్మెంట్ అని పిలుస్తారు.
2. ఫ్రెంచ్ భాషలో ఎన్విరాన్ అనగా చుట్టుకుని ఉండుట అని అర్థం
3. జీవ, నిర్జీవ అనుఘటకల మధ్య జరిగే అంత చర్యలనే పర్యావరణం అని పిలుస్తారు
1. 1 మాత్రమే  2. 2 మాత్రమే
3. 3 మాత్రమే  4. ఏదికాదు

**3. ఈ క్రింది వాటిలో వాతావరణానికి సంబంధించి నటువంటి లక్షణాలు?**
1. స్థితిస్థాపక శక్తి కలిగి ఉంటుంది
2. పారదర్శకమైన లక్షణాన్ని కలిగి ఉంటుంది
3.అతినీలలోహిత కిరణాలను భూమిని చేరనీయకుండా జీవజాతిని రక్షిస్తుంది
4. పైవన్నీ సరైనవి

**4. ఈ క్రింది వాటిలో సరికాని అంశాలను గుర్తించండి?**
1. భూ ఉపరీతలం నుండి 13 కిలోమీటర్ల ఎత్తు వరకు వ్యాపించి ఉండేటటువంటి ఆవరణను పరివర్తన ఆవరణము అని అంటారు
2. పరివర్తన ఆవరణానికి స్ట్రాటో అవరణానికి గల సరిహద్దును ట్రోపో పాస్ అంటారు
3. ట్రోపో ఆవరణంలో తూర్పు నుండి పశ్చిమ కు వేగంగా ఏర్పడే పవనాలను జెట్ స్ట్రీమ్స్ అంటారు
1. 1 మాత్రమే  2. 2 మాత్రమే
3. 3 మాత్రమే  4. ఏదికాదు

**5. ఈ క్రింది వాటిలో జీవజాతులు ఆవిర్భావానికి మనుగడకు కావలసిన భౌతిక పరిసరాలలో ముడిపడి ఉండేటటువంటిది?**
1. మీసో ఆవరణం  2. ట్రోపో ఆవరణం
3. జీవవరణం  4. ఆవరణం

**6.ఆవరణ శాస్త్రం అనేటటువంటి పదాన్నిమొదటిసారిగా కార్ల్ రైటర్ ఏ సంవత్సరంలో ఉపయోగించారు?**
1.1868  2. 1878
3. 1888  4. 1864

**7.మృత్తికలు మరియు నీటి నుండి హానికర రసాయనాలు ఆహారపు గొలుసులు ఆహార మధ్యమంగా దిగువ పోషక స్థాయి నుండి పై పోషక స్థాయి జీవుల్లో పేరుకు పోవడాన్ని ఏమంటారు?**
1. ఎకో టోన్  2. జీవ సాంద్రీ కృతము
3. ఎకాలాజికల్ నిచ్  4. ఏదికాదు

**8. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**
1. లీట్టారల్ జోన్ - తీరానికి దగ్గరగా లోతు తక్కువగా ఉన్న ప్రాంతం
2. లిమ్నటిక్ మండలం - తీరానికి దూరంగా ఉండేటటువంటి ప్రాంతం
3.ప్రొపండల్ మండలం - ఆక్సిజన్ తక్కువ స్థాయిలో లభించేటటువంటి ప్రాంతం
4. ఏదికాదు

**9. సాధారణంగా చిత్తడి ప్రాంతాలలో ఉండే భూభాగం లో వరి సాగు కింద ఎంత శాతం వినియోగించడం జరుగుతుంది?**
1. 50%  2. 70%
3. 75%  4. 80%

**10. మడ అడవుల సంరక్షణ కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది?**
1. 1987  2. 1990
3. 1982  4. 1992



**మడ అడవుల సంరక్షణ కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**

**11. ఒక ప్రదేశాన్ని క్రమానుగతంగా వేరువేరు జీవుల సంఘాలు, ఆక్రమించడాన్ని ఆవరణ అనుక్రమం అంటారు . అయితే జీవావరణ అనుక్రమమును ప్రభావితం చేసే కారకాలు ఈ క్రింది వాటిలో?**
1. శీతోష్ణస్థితి కారకాలు
2. భూ స్థలాకృతి కారకాలు
3. జీవ సంబంధ కారకాలు  4. పైవన్నీ

**12. బాక్టీరియా - శిలింద్రాలు -ఉడుతలు -గ్రద్దలు ఏ ఆహారపు గొలుసు కు ఉదాహరణగా పేర్కొనవచ్చు?**
1. పరాన్న జీవ ఆహారపు గొలుసు
2. మేత ఆహారపు గొలుసు
3. ఖండ ఆవరణ ఆహారపు గొలుసు
4. జలావరణ ఆహారపు గొలుసు

**13. కొలను ఆవరణ వ్యవస్థలో అత్యధిక సంఖ్యలో ఉండునవి?**
1. ఉత్పత్తి దారులు, వృక్ష ప్లవకాలు
2. బ్యాక్టీరియాలు, శైవలాలు
3. నీటి మొక్కలు, వృక్ష ప్లవకాలు
4. పైవన్నీ

**14. జీవ ద్రవ్యరాశి పిరమిడ్లకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరైనది?**
1. గడ్డీ మైదాన జీవ ద్రవ్యరాశి పిరమిడ్ -నిటారుగా ఉంటుంది
2. అరణ్య జీవావరణ వ్యవస్థ ద్రవ్యరాశి పిరమిడ్ - నిట్ట నిలువుగా ఉంటుంది
3. కొలను జీవావరణ వ్యవస్థ ద్రవ్యరాశి పిరమిడ్- తలకిందులుగా బోర్లించిన పిరమిడ్ లాగా ఉంటుంది
4. పైవన్నీ సరైన్వి

**15. సెచి డెస్క్ అనే పరికరం ద్వారా దీనిని కొలవచ్చు?**
1. నీటిలో మలినాలను
2. నీటి లవణీయతను
3. నీటి పారదర్శకతను
4. నీటి యొక్క గుణాన్ని

**16. ప్రపంచ బ్యాంకు ప్రపంచంలోని జీవవైవిధ్యం పైన రిపోర్టును ప్రచురించిన సంవత్సరం?**
1. 1999-2000  2. 2000-2001
3. 1997-1999  4. 2002-2003

**17. ఓజోన్ పొరను బలహీనపరిచే వాయువుల వినియోగం, ఉత్పత్తి సంస్థలను దశల వారీగా తొలగించే ఉద్దేశంతో భారతదేశం ఆరు ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన సంవత్సరం?**
1.1997  2. 2001
3. 2002  4.2003

**18. జీవవైవిధ్య ప్రయోజనాలను స్థూలంగా ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రయోజనాలుగా వర్గీకరించడం జరిగింది.. ఈక్రింది వాటిలో ప్రత్యక్ష ప్రయోజనాలకు సంబంధించినటువంటి అంశం ఏది?**
1. జల వలయాలు భూగర్భ జలాలను క్రమపరచడం
2. అవసరమైన పోషక వలయాలను క్రమపరచడం
3. కిరణజన్య సంయోగ క్రియ ద్వారా కర్బన స్థాయి కరణ
4. శిలీంద్రాలు సూక్ష్మజీవులు సూక్ష్మజీవనాశకాలను ఉత్పత్తి చేయడం.

**19. ఆంధ్రప్రదేశ్ లో పుష్పించే మొక్కలలో ఎన్ని జాతులు ఆవృతబీజాలకు చెందినవి కలవు?**
1. 2500  2. 1850
3. 850  4.650

**20. మతపరమైన నమ్మకం వల్ల గిరిజనులు చేత సంరక్షించే అడవులను ఏమంటారు?**
1. పవిత్ర అడవులు  2. సంరక్షణ అడవులు
3. రిజర్వు అడవులు  4. సామాజిక అడవులు

**21. గల్ఫ్ అఫ్ కచ్ ఏ ప్రాంతానికి సంబంధించిన హాట్ స్పాట్ గా పరిగణించడం జరుగుతుంది?**
1. తూర్పు కోస్తా  2. పశ్చిమ కోస్తా
3. ఉత్తర అండమాన్  4. హావ్ లాక్ దివి

**22. వాయువ్య హిమాలయాలలో ఉండేటటువంటి హాట్ స్పాట్ కు సంబంధించనిది?**
1. గోరి వాలీ  2. లడక్
3. కర కొరమ్  4. ఏదికాదు

**23. ప్రపంచంలో వృక్ష సంపదని ఎక్కువగా కలిగి ఉండే దేశాలలో భారతదేశం ఎన్నోది?**
1. 5 వది  2. 10 వది
3. 15 వది  4. 7 వది

**24. అండమాన్ నికోబార్ దీవులలో 2500 పుష్పించే మొక్కలలో, ఎన్ని స్థానిక జాతులుగా ఉన్నాయి?**
1. 250  2. 350
3. 450  4. 550

**25. మనదేశంలో సుమారుగా ఎంత శాతం స్థానీయ సరిసృప జాతులు పడమటి కనుమల్లో నివసిస్తున్నాయి?**
1. 62%  2. 50%
3. 33%  4. 17%

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)1 | 2)4 | 3)4 | 4)3 | 5)3 | 6)1 |
| 7)2 | 8)4 | 9)2 | 10)1 | 11)4 | 12)3 |
| 13)4 | 14)4 | 15)3 | 16)1 | 17)3 | 18)4 |
| 19)1 | 20)1 | 21)2 | 22)4 | | |
| 23)2 | 24)1 | 25)2 | | | |



**యన్.జగదీష్,**
**ఫ్యాకల్టీ, S. V అకాడమీ,**
**తిరుపతి.**

## ఎన్నికల మొదటి దశ పోలింగ్ ప్రశాంతం

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న విజయవంతంగా పూర్తయింది. చెదురు మదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 102 సీట్లకు 21 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలో జరిగిన పోలింగ్‌లో 63.89 శాతం పోలింగ్ నమోదైంది. కోట్లాది మంది ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు బారులు తీరడంతో రాత్రి 7 గంటల తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది.

మొదటి విడత పోలింగ్‌లో తమిళ నాడులో-39, రాజస్థాన్‌లో-12, ఉత్తర ప్రదేశ్‌లో-8, మధ్య ప్రదేశ్‌లో-6, ఉత్తరాఖండ్‌లో-5 లోక్‌సభ స్థానాలలో ఎన్నికలు జరిగాయి. వీటితో పాటు అరుణాచల్ ప్రదేశ్ (60), సిక్కిం (32) అసెంబ్లీలకు కూడా మొదటి విడత పోలింగ్ జరిగింది.

ఛత్తీస్‌గఢ్, మణిపూర్, బెంగాల్ రాష్ట్రాల్లో చెదురు మదురు ఘటనలు మినహా మిగతా రాష్ట్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈవీఎంలు పనిచేయని చోట్ల అధికారులు వాటి స్థానంలో వేరేవి ఏర్పాటు చేశారు.

తమిళనాడులో ఇద్దరు వృద్ధులు పోలింగ్ బూత్‌లలో మరణించారు. నాగాలాండ్‌లోని ఆరు జిల్లాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌తో ఓటింగ్‌ను బహిష్కరించడంతో ఆయా జిల్లాల్లో దాదాపు 'సున్నా' శాతం ఓటింగ్ నమోదైంది.

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలోని గాల్గమ్ గ్రామంలో అండర్ బ్యారెల్ గ్రనేడ్ లాంచర్(యూబీజీఎల్) ప్రమాదవశాత్తూ పేలడంతో విధులు నిర్వర్తిస్తున్న జవాన్ మృతి చెందాడు. రాష్ట్రాల వారీగా ప్రాథమికంగా నమోదైన పోలింగ్ శాతం వివరాలు..

**రాష్ట్రాల వారీగా పోలింగ్ శాతం వివరాలు..**

| | | | |
|---|---|---|---|
| అండమాన్ నికోబార్ | 56.87 | మణిపూర్ | 68.62 |
| అరుణాచల్ ప్రదేశ్ | 65.94 | మేఘాలయ | 70.26 |
| అస్సాం | 71.46 | మిజోరం | 54.18 |
| బీహార్ | 47.74 | నాగాలాండ్ | 56.77 |
| ఛత్తీస్‌గఢ్ | 63.41 | పుదుచ్చేరి | 73.25 |
| జమ్ము-కశ్మీర్ | 65.08 | రాజస్థాన్ | 50.95 |
| లక్షద్వీప్ | 59.02 | సిక్కిం | 68.06 |
| మధ్య ప్రదేశ్ | 63.50 | తమిళనాడు | 62.19 |
| మహారాష్ట్ర | 55.29 | త్రిపుర | 79.90 |
| | | ఉత్తర ప్రదేశ్ | 57.61 |
| | | ఉత్తరాఖండ్ | 53.64 |
| | | పశ్చిమ బెంగాల్ | 77.57 |

# GENERAL ENGLISH for All Competitive Exams

## Articles

### EXERCISE-1

01.We formed ——— union here
a) a  b) an
c) the  d) no article

02.What is — time ?
a) a  b) an
c) the  d) no article

03.——— Weather is nice
a) a  b) an
c) the  d) no article

04.Give me —— one hundred rupees note.
a) a  b) an
c) the  d) no article

05.Can I ask you — question ?
a) a  b) an
c) the  d) no article

06.Is there ——— good hotel near here ?
a) a  b) an
c) the  d) no article

07.Hari is ——— oldest boy in the class
a) a  b) an
c) the  d) no article

08.Vishu is ——— intelligent girl
a) a  b) an
c) the  d) no article

09.We are studying —— English
a) a  b) an
c) the  d) no article

10.I met him at —— church
a) a  b) an
c) the  d) no article

11.How blue ——— sky looks !
a) a  b) an
c) the  d) no article

12.Ramu is ——— MLA
a) a  b) an
c) the  d) no article

13.What a beautiful paint———
a) a  b) an
c) the  d) no article

14.India is ——— SAARC country
a) a  b) an
c) the  d) no article

15.———Mr. Krishna wishes to Speak to you (Stanger)
a) a  b) an
c) the  d) no article

16.The girl is —— orphan
a) a  b) an
c) the  d) no article

17.He was ——— first man to arrive
a) a  b) an
c) the  d) no article

18.He is playing ——— table
a) a  b) an
c) the  d) no article

19.Sri Lanka is ——— Island
a) a  b) an
c) the  d) no article

20.——— action will be taken against him
a) a  b) an
c) the  d) no article

21.The sun rises in ——— east
a) a  b) an
c) the  d) no article

22.It is ——— best of five matches
a) a  b) an
c) the  d) no article


23.It is ——— ISI product
a) a  b) an
c) the  d) no article

24.His father is ——— MP
a) a  b) an
c) the  d) no article

25.There is ——— apple for you to eat.
a) a  b) an
c) the  d) no article

**KEY**

| | | | | |
|---|---|---|---|---|
| 01. a | 02. c | 03. d | 04. a | 05. a |
| 06. a | 07. c | 08. b | 09. d | 10. c |
| 11. c | 12. b | 13. a | 14. a | 15. a |
| 16. b | 17. b | 18. c | 19. b | 20. a |
| 21. c | 22. c | 23. b | 24. b | 25. b |




### EXERCISE-2

01.My friend lives in ——— U.S
a) a  b) an
c) the  d) no article

02.Will you come back in —— hour?
a) a  b) an
c) the  d) no article

03.Bangalore is ——— beautiful city
a) a  b) an
c) the  d) no article

04.He is ——— honest neighbour
a) a  b) an
c) the  d) no article

05.——— Elephant is a huge animal.
a) a  b) an
c) the  d) no article

06.——— Earth goes round the sun.
a) a  b) an
c) the  d) no article

07.Give me ——— pen
a) a  b) an
c) the  d) no article

08.Do you drink milk in ——— morning?
a) a  b) an
c) the  d) no article

09.He is ——— humble man
a) a  b) an
c) the  d) no article

10.He is ——— teacher
a) a  b) an
c) the  d) no article

11.London is on —— Thanes.
a) a  b) an
c) the  d) no article

12.It is not ——— universal rule
a) a  b) an
c) the  d) no article

13.It is ——— humorous poem
a) a  b) an
c) the  d) no article

14.When will your —— father be back?
a) a  b) an
c) the  d) no article

15.What ——— beautiful scene this is !
a) a  b) an
c) the  d) no article

16.He is ———EX M.L.A
a) a  b) an
c) the  d) no article

17.——— sun is ——— star
a) a, the  b) an, the
c) the, a  d) no article

18.She is —— historian
a) a  b) an
c) the  d) no article

19.I want to buy —— Foreign Product
a) a  b) an
c) the  d) no article

20.India is not ——— NATO member
a) a  b) an
c) the  d) no article

21.My uncle goes for ——— walk daily
a) a  b) an
c) the  d) no article

22.He is not ——— honourable man
a) a  b) an
c) the  d) no article

23.I am going at ——— end of December
a) a  b) an
c) the  d) no article

24.Have you ever seen ——— elephant ?
a) a  b) an
c) the  d) no article

25.The Poet and ——— novelist was dead
a) a  b) an
c) the  d) no article

**KEY**

| | | | | |
|---|---|---|---|---|
| 01. c | 02. b | 03. a | 04. b | 05. c |
| 06. c | 07. a | 08. c | 09. a | 10. a |
| 11. c | 12. a | 13. a | 14. d | 15. a |
| 16. b | 17. c | 18. b | 19. a | 20. a |
| 21. a | 22. b | 23. c | 24. b | 25. d |

### EXERCISE-3

01.I have to go to ——— college today
a) a  b) an  c) the
d) No article is needed

02.I love —— children
a) a  b) an  c) the
d) No article is needed

03.——— children of my batch are really very smart
a) a  b) an  c) the
d) No article is needed

04.——— birds of Africa are very large.
a) a  b) an  c) the
d) No article is needed

05.——— mercy is a divine virtue
a) a  b) an  c) the
d) No article is needed

06.She is afflicted with —— blindness.
a) a  b) an  c) the
d) No article is needed

07.——— beauty is ——— gift of god
a) a, the  b) the, a
c) the, No article is needed
d) a, No article is needed

08.She has ——— pity on him
a) a  b) an  c) the
d) No article is needed

09.——— beauty of ——— Moon is so exciting
a) a, the  b) an, a
c) the, the
d) the, No article is needed

10.——— water is not pure here,
a) a  b) an  c) the
d) No article is needed

11.——— tea of ——— Assam is of good quality.
a) a, an  b) the, a
c) the, an
d) No article is needed, the

12.——— Parliment has passed —— bill.
a) a, the  b) the, a
c) the, the
d) No article is needed, the

13.Some came from —— U.S.S.R
a) a  b) an  c) the
d) No article is needed

**KEY**

| | | | | |
|---|---|---|---|---|
| 01. d | 02. d | 03. c | 04. c | 05. d |
| 06. d | 07. b | 08. d | 09. c | 10. d |
| 11. b | 12. d | 13. c | | |

**KVR Sir,** Director,
**KVR English Academy**
**Dilsukh Nagar, Hyderabad**
**Cell 9391057113**



# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణ జాగ్రఫీ

శిల శిథిల పదార్థాన్ని నేల లేదా మృత్తిక అంటారు. తెలంగాణ రాష్ట్రంలో శిలామయమైన ఎగుడు దిగుడు గల పెనిప్లేయిన్లు కలిగి ఉన్నప్పటికి నేలలు 4 రకాలుగా విస్తరించి ఉన్నాయి.

**1. ఎర్ర నేలలు :**

- రాష్ట్రంలో ఎక్కువగా విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఐరన్ మరియు మెగ్నీషియం కలిగి ఉన్నందున ఎరుపు రంగులో ఉంటాయి.
- రాష్ట్ర భూభాగంలో ఈ నేలలు దాదాపుగా 48% మేర విస్తరించి ఉన్నాయి.
- దాదాపు అన్ని జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి.
- ఈ నేలల్లో నీరు త్వరగా ఇంకిపోతుంది.
- పంటలు : వరి, రాగి, వేరుశెనగ, పొగాకు, పండ్ల తోటలు పండుతాయి.తెలంగాణలో ఎర్ర నేలల్ని చల్క నేలలు లేదా దుబ్బనేలలు అని కూడా అంటారు.

**2. నల్లరేగడి నేలలు :**

- అర్ధశుష్క పరిస్థితులు దక్కన్ పీఠభూమిలో బసాల్ట్ శిలల ద్వారా ఏర్పడుతాయి.
- ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్ నగర్‌లో విస్తరించి ఉన్నాయి. వీటినే రే లేదా చెర్నోజెమ్/చెస్ట్‌థట్ నేలలు అని కూడా అంటారు.
- ఈ నేలలు ముదురు బూడిదరంగు లేదా నలుపు రంగులో ఉంటాయి. ఈ నేలల్లో ఇనుము, అల్యూమినియం, మెగ్నీషియం, సున్నం ఎక్కువగా ఉంటాయి.
- పంటలు : పత్తి, మిర్చి, పొగాకు వంటి వాణిజ్య పంటలు అధికంగా పండుతాయి.
- ఈ నేలలు దాదాపు 25% మేర విస్తరించి ఉన్నాయి.

**3. అల్యూమినియం నేలలు :**

- రాష్ట్రంలో ఈ నేలలు దాదాపు 20% మేర విస్తరించి ఉన్నాయి. ఇవి చాలా సారవంతమైన నేలలు.
- ఈ నేలల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఈ నేలల్లో ప్రధానంగా ఆహారధాన్యాలు పండుతాయి.
- తెలంగాణలో ఎర్రనేలలను రెండు రకాలుగా విభజిస్తారు.

**చల్క నేలలు :**

- ఇవి గ్రానైట్, నీస్ శిలల నుండి ఏర్పడ్డాయి.
- వీటిలో బంకమన్ను శాతం తక్కువగాను, ఇసుక రేణువులు అధికంగాను కలిగి ఉంటాయి.
- దక్షిణ తెలంగాణలో ఇవి అధికంగా విస్తరించి ఉన్నాయి. జనగామ జిల్లాలో అధికం.

**దుబ్బ నేలలు :**

- ఇవి తక్కువ సారవంతమైనవి. ఇవి పాలిపోయిన బూడిద రంగులో ఉంటాయి.
- వీటి జీవ పదార్ధం తక్కువ. వేసవిలో బీడుగా మారిపోతుంది.
- ఈ నేలలో ఇసుక రేణువులు తక్కువగా ఉండి, బంకమన్ను పరిమాణం అధికంగా ఉంటుంది.

**ఒండ్రు నేలలు :**

- ఈ నేలలు తెలంగాణ విస్తీర్ణంలో 3వ స్థానంలో ఉన్నాయి. నదీ ప్రవాహాల వలన కొట్టుకొని వచ్చిన మట్టి వలన ఈ నేలలు ఏర్పడుతాయి. ఇవి గోదావరి, కృష్ణా, ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతంలో ఉన్నాయి. వరి, గోధుమ, మొక్కజొన్న పంటలు పండుతాయి.

**1. నేలల భౌతిక రసాయనిక ధర్మాలను గూర్చి అధ్యయనం చేసే శాస్త్ర విజ్ఞానాన్ని ఏమని అంటారు?**
ఎ. పెడాలజి బి. ఎడఫాలజి
సి. లిథాలజి డి. పీడోజెనసిస్
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4.ఎ,బి,సి,డి

**2. మృత్తికలు ఏర్పడుటకు కావలసిన అనుకూల పరిస్థితులు ఏవి?**
1. నైసర్గిక స్వరూపము 2. సహజ ఉద్భిజ సంపద
3. జంతువులు 4. సూక్ష్మ జీవులు
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4.ఎ,బి,సి,డి

**3. క్రింది వానిలో సరైనది ఏది?**
ఎ. ఒండ్రు నేలలు – ఖమ్మం
బి. నల్లరేగడి నేలలు – నిజామాబాద్
సి. లాటరైట్ నేలలు – సంగారెడ్డి
డి. దుబ్బ నేలలు – రంగారెడ్డి
1. ఎ మరియు బి 2. బి,సి మరియు డి
3. ఎ,బి,సి మరియు డి 4. ఎ మరియు డి

**4. మృత్తిక దినోత్సవం ఏ రోజు?**
1. నవంబరు 25 2. డిసెంబరు 05
3. సెప్టెంబరు 26 4. మార్చి 23

**5. ఈ క్రింది వానిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**
1. లాటరైట్ – ఆమ్ల నేలలు
2. నల్లరేగడి నేలలు – క్షార నేలలు
3. చల్క నేలలు – ఇసుకతో కూడిన నేలలు
4. దుబ్బ నేలలు – కాల్షియం అధికంగా ఉన్న నేలలు.

**6. క్రింది వాటిని పరిశీలించి సరైన దానిని గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) – ఎర్రనేలల్లో నైట్రోజన్, ఫాస్ఫరస్ ఖనిజాలు చాలా తక్కువ శాతం ఉంటాయి.
కారణం (ఆర్) – ఈ నేలల్లో సచ్ఛిద్రత ఎక్కువగా ఉండి నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉంటుంది.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.



**తెలంగాణ నేలలు**

**7. తెలంగాణలో ఉన్నటువంటి ఎర్రనేలలు ఏవి?**
ఎ. ఎర్రటి ఇసుక నేలలు బి. చల్క నేలలు
సి. ఎర్రటి బంకమన్ను నేలలు డి. దుబ్బ నేలలు
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**8. నల్లమృత్తికలలో తెలంగాణ అంతటా విస్తరించి ఉన్న మృత్తికలు.**
1. లోతైన నల్ల మృత్తికలు 2. మధ్యస్థ నల్ల మృత్తికలు
3. వర్గీకరించని నల్ల మృత్తికలు 4. పైవన్నియు

**9. క్రింది వాటిని జతపరచండి**

| నేల | పంటలు |
|---|---|
| 1. ఒండ్రు మట్టి | ఎ. నూనె గింజలు |
| 2. ఎర్రమట్టి | బి. గోధుమ, వరి |
| 3. నల్ల మట్టి | సి. తేయాకు, పోకచెక్క/వక్క |
| 4. లేటరైట్ నేల | డి. పత్తి |

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
4. 1–ఎ, 2–సి, 3–డి, 4–బి

**10. మృత్తికల తయారీలో ఉండవలసిన ప్రాథమిక అంశాలు ఏవి?**
1. ఇసుక, బురద, బంకమన్ను
2. ఇసుక, సోడియం, కార్బన్ డై ఆక్సైడ్
3. హీలియం, బంకమన్ను, బురద
4. సున్నము, బురద, టంగ్‌స్టన్

**11. తెలంగాణ రాష్ట్రంలో నల్లరేగడి నేలలు ఎక్కువగా ఉన్నటువంటి జిల్లా ఏది?**
1. కరీంనగర్ 2. వరంగల్
3. రంగారెడ్డి 4. నిజామాబాద్

**12. తెలంగాణలో విస్తీర్ణం పరంగా మృత్తికల వరుస క్రమం గుర్తించండి?**
1. నల్లరేగడి నేలలు, ఎర్రనేలలు, ఒండ్రునేలలు, లాటరైట్ నేలలు
2. ఎర్రనేలలు, నల్లరేగడి నేలలు, ఒండ్రు నేలలు, లేటరైట్ నేలలు
3. ఒండ్రు నేలలు, నల్లరేగడి నేలలు, ఎర్రనేలలు, లాటరైట్ నేలలు
4. లాటరైట్ నేలలు, ఒండ్రు నేలలు, ఎర్రనేలలు, నల్లరేగడి నేలలు.

**13. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – అవక్షేప శిలలు, రూపాంతర ప్రాప్తి శిలలు, సున్నపురాయి శిలలు క్రమక్షయం చెందడం వలన నల్లరేగడి నేలలు ఏర్పడుతాయి.
కారణం (ఆర్) – నల్లరేగడి నేలలు నీటిని గ్రహించి ఎక్కువకాలం నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**14. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. దుబ్బనేలలనే ఎర్రటి బంకమన్ను నేలలు అంటారు.
బి. ఈ నేలలో ఇసుక రేణువులు పరిమాణం తక్కువగా ఉండి బంకమన్ను శాతం కొద్దిగా ఎక్కువగా ఉంటుంది.
సి. నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఎక్కువ.
డి. ఈ నేలలు అధికంగా జనగామ, మహబూబాబాద్, భువనగిరి, సూర్యాపేట జిల్లాలో ఉన్నాయి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**15. క్రింది వాటిని జతపరుచుము**
1. లాటరైట్ నేలలు ఎ. జేగురు నేలలు
2. నల్లరేగడి నేలలు బి. రేగర్ నేలలు
3. ఎర్రటి బంకమన్ను నేలలు సి. దుబ్బ నేలలు
4. ఎర్రటి ఇసుక నేలలు డి. చల్క నేలలు

**16. తెలంగాణ రాష్ట్రంలో ఏ నేలలు ఎక్కువగా విస్తరించి ఉన్నాయి?**
1. నల్లరేగడి నేలలు 2. ఎర్రనేలలు
3. ఒండ్రు నేలలు 4. లాటరైట్ నేలలు

**17. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) – లాటరైట్ నేలలు తోటల పెంపకానికి అనుకూలమైనవి. ఇందులో ఇనుము, అల్యూమినియం ఆక్సైడ్‌లు ఉన్నాయి.
కారణం (ఆర్) – అధిక వర్షపాతం, అధిక తేమ, అధిక ఉష్ణోగ్రతలు ఉన్న ప్రాంతాలలో ఏర్పడతాయి.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**18. ఒండ్రు మృత్తికలకు సంబంధించి సరైన ప్రవచనాలను గుర్తించండి?**
ఎ. ఒండ్రు నేలలు తెలంగాణ విస్తీర్ణంలో 3వ స్థానం ఆక్రమించాయి.
బి. నదీ ప్రవాహాల వలన కొట్టుకొని వచ్చిన మట్టి వలన ఈ నేలలు ఏర్పడుతాయి.
సి. ఇవి గోదావరి, కృష్ణా, ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతంలో ఉన్నాయి.
డి.వరి, గోధుమ, మొక్కజొన్న పంటలు పండుతాయి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**19. క్రింది వానిలో ఏ నేలలకి అతి తక్కువగా ఎరువులు అవసరం పడుతున్నవి?**
1. ఎర్ర మృత్తికలు 2. నల్లరేగడి మృత్తికలు
3. ఒండ్రు మృత్తికలు 4. లాటరైట్ మృత్తికలు

**20. క్రింది వానిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
1. చల్కనేలలో ఇసుక రేణువుల శాతం అధికంగా ఉండి బంకమన్ను శాతం తక్కువగా ఉంటుంది.
2. ఈ నేలలు ఎండాకాలంలో పూర్తిగా బీడువారిపోయి దుమ్ము, ధూళి లేచిపోతూ ఉంటుంది.
3. నీటి ప్రసరణ ఎక్కువగా ఉండి నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది.
4. ఈ నేలలు ముఖ్యంగా ఎత్తైన గుట్టలు మధ్య ఏటవాలు భూములలో ఎక్కువగా ఉన్నాయి.

**21. బంగ్లాపెంకు తయారీలో ఈ మట్టిని ఉపయోగిస్తారు**
1. లేటరైట్ నేలలు 2. నల్లరేగడి నేలలు
3. ఒండ్రుమట్టి నేలలు 4. ఎర్రమట్టి నేలలు

**22. క్రింది వాటిని జతపరుచుము**

| నేలలు | పంటలు |
|---|---|
| 1. లాటరైట్ నేలలు | ఎ. జీడిమామిడి |
| 2. నల్లరేగడి నేలలు | బి. పత్తి |
| 3. ఎర్రనేలలు | సి. వేరుశెనగ |
| 4. ఒండలి నేలలు | డి. మొక్కజొన్న |

1. 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
2. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
3. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
4. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

**23. తెలంగాణ నల్లరేగడి నేలల గురించి సరైన అంశాలను రాయండి.**
ఎ. ఈ మృత్తికలు బీటలు భారీ చీలిపోయి గాలిలోనికి పోవటం వలన ఈ నేలలను తనను తాను దున్నుకొనే నేలలు అంటారు.
బి. సారవంతమైన నల్లరేగడి మృత్తికలు గోదావరి నది తీరంలో అక్కడక్కడ ఉన్నాయి.
సి. నల్లరేగడి మృత్తికలు నిజామాబాద్ జిల్లాలో ఎక్కువగా విస్తరించి ఉన్నాయి.
డి. పత్తిసాగుకు ఇవి భాగా అనుకూలమైనవి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**24. నల్లరేగడి నేలల పరిశోధన కేంద్రం ఎక్కడ ఉన్నది?**
1. నాగ్‌పూర్ (మహారాష్ట్ర) 2. జోధ్‌పూర్ (రాజస్థాన్)
3. బళ్ళారి (కర్ణాటక) 4. డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్)

**25. మృత్తిక క్రమక్షయాన్ని అరికట్టడంలో నివారణ చర్యకు సరికాని అంశం ఏది?**
1. అడవులు పెంచడం
2. ఎప్పుడూ ఒకే పంటను పండించడం
3. ఆనకట్టలను నిర్మించడం
4. కాంటూర్ బండింగ్

**జవాబులు :** 1)1, 2)4, 3)3, 4)2, 5)4, 6)1, 7)4, 8)2, 9)3, 10)1, 11)4, 12)2, 13)1, 14)4, 15)3, 16)2, 17)1, 18)4, 19)3, 20)2, 21)1, 22)4, 23)4, 24)3, 25)2.



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# UPSC Results 2023 సివిల్ సర్వీసెస్-2023 విజేతలు

**దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ తుది ఫలితాలు వెలువడ్డాయి. మొత్తం 1016 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక కాగా తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 60 మంది ఎంపికయ్యారు. లక్నోకు చెందిన ఆదిత్య శ్రీవాస్తవ తొలి ర్యాంకు సాధించగా తెలంగాణకు చెందిన అనన్య రెడ్డి తొలి ప్రయత్నంలోనే 3వ ర్యాంకు సాధించారు. ఫలితాలు, విజేతల వివరాలతో పాటు, విజయ సాధనకు తోడ్పడిన అంశాలు, విజేతలు కావటానికి సూచనలు తెలుసుకుందాం....**

**ఏ విభాగం నుంచి ఎంత మంది..**

అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం నిర్వహించిన సివిల్స్ పరీక్షల తుది ఫలితాలలో ఎంపికైన మొత్తం 1016 మందిలో 664 మంది పురుషులు 352 మంది మహిళలు ఉన్నారు. విభాగాల వారీగా పరిశీలిస్తే జనరల్ 347 మంది, ఈడబ్ల్యుఎస్ 115, ఓబీసీ 303, ఎస్సీ 165, ఎస్టీ 86, దివ్యాంగులు 30 మంది ఉన్నారు.

**పోటీ ఎలా ఉంది? :**

ప్రతి సంవత్సరం సివిల్స్‌కి సుమారు10 లక్షలమంది దరఖాస్తు చేస్తారు. ఐతే వారిలో సగం మంది మాత్రమే పరీక్షకు హాజరవుతారు. అంతిమంగా సుమారు 1000 మంది వివిధ సర్వీసులకు ఎంపిక అవుతారు.

**2023 పరీక్ష గణాంకాలు :**

దరఖాస్తు చేసినవారు - 10,16,850
ప్రిలిమినరి పరీక్షకు హాజరైనవారు - 5,92,141
మెయిన్స్‌కు ఎంపికైనవారు - 14,624
ఇంటర్వ్యూకు ఎంపికైనవారు - 2,855
ఉద్యోగాలకు ఎంపికైనవారు - 1016

ఎంపికైన 1,016 మందిలో పోస్టుల వారీగా చూస్తే ఐఏఎస్ సర్వీసులకు 180 మంది, ఐఎఫ్ఎస్‌కు 37 మంది, ఐపీఎస్‌కు 200 మంది ఎంపికయ్యారు. సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్ ఏకు 613 మంది, గ్రూప్ బీకు 113 మంది ఎంపికయ్యారు.

**మార్కుల వివరములు :**

- 2023 సివిల్స్ ఫస్ట్ ర్యాంకర్ ఆదిత్య శ్రీవాత్సవకు రాత పరీక్షల్లో 899, ఇంటర్వ్యూలో 200 మొత్తంగా 1099 మార్కులు వచ్చాయి.
- ఇంటర్వ్యూలో 12వ ర్యాంకు సాధించిన అనికేత్ శాండిల్య, 55వ ర్యాంకుసాధించిన యోగేష్, కె. దేవిభాను (508వ ర్యాంకు)లకు అత్యధికంగా 215 మార్కులు వచ్చాయి. తేజ్ అగ్నిహోత్రికి (37వ ర్యాంకు), అన్నపూర్ణ సింగ్ (99వ ర్యాంకు), ఆదిత్య యాదవ్ (194వ ర్యాంకు), అద్వైత సింగ్ (242 ర్యాంకు), అవినాష్ (255వ ర్యాంకు), భరత్ కృష్ణ (347వ ర్యాంకు), యస్. బాజీ (516వ ర్యాంకు) లకు 212 మార్కులు వచ్చాయి.
- మహేష్‌కుమార్ 589 మార్కులతో 1616వ ర్యాంకు, (చివరి ర్యాంకు)-ఓ.బి.సి., దివ్యాంగుల కేటగిరిలో ఉద్యోగం సాధించాడు.
- తొలి పది ర్యాంకులలో ఒక ఒబిసి అభ్యర్థి ఒక ఇడబ్ల్యుయస్ ఉండగా మిగిలిన 8 మంది జనరల్ అభ్యర్థులే.
- ఇంటర్వ్యూలో అత్యధిక మార్కులు సాధించిన వారిలో తొలి రెండుస్థానాలు (215-కె. దేవిభాను యస్‌సి), (212 మార్కుల యస్. బాజీ యస్.టి.), యస్.సి., యస్.టి. అభ్యర్థులే ఉన్నారు.

**విజేతల వివరాలు**

సివిల్స్ ఫలితాలను గమనిస్తే మనం ఈ రెండు విషయాలను తెలుసుకోవచ్చు. ఓటమికి వెరవద్దు - విజయసాధనలో అనేక అడ్డంకులు ఎదురౌతాయి. వాటిని అధిగమించాలి. ఓటమికి క్రుంగిపోక విజయ సాధనకు ప్రయత్నించాలి. మొదటి ర్యాంకర్ లక్నోకు చెందిన శ్రీవాస్తవ ఇందుకు ఉదాహరణ. తొలి ప్రయత్నంలో ప్రిలిమినరీలోనే విఫలమైనా పట్టుదలతో ప్రయత్నించి ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. మరో వైపు రెండవ, 3వర్యాంక్ సాధించిన అభ్యర్థులు తొలి ప్రయత్నంలోనే ర్యాంక్ సాధించారు. సివిల్స్ ఫలితాల్లో మొదటి ఐదు ర్యాంకులు సాధించిన వారిలో ముగ్గురు 2022 ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ప్రస్తుతం వీరు హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు.



**వైఫల్యం నుంచి విజయం దిశలో..**

సివిల్స్ ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించిన ఆదిత్య శ్రీవాస్తవ స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో. ఐఐటీ కాన్పూర్ నుంచి బీటెక్, ఎంటెక్ పూర్తి చేశారు. సివిల్స్ లక్ష్యంతో కార్పోరేట్ కొలువును వదిలేసిన ఆయన తొలి ప్రయత్నంలో ప్రిలిమినరీలోనే వెనుదిరగాల్సి వచ్చింది. ఐనా నిరాశ పడక తన లోపాలు సరిచేసుకొని రెండవ ప్రయత్నంలో 236వ ర్యాంక్ సాధించాడు. ఐపీఎస్‌కు ఎంపికయ్యాడు. ఐనా తన లక్ష్యం అయిన ఐఏఎస్‌ను మరిచిపోలేదు. హైదరాబాద్‌లో ఐపీఎస్ శిక్షణ పొందు తూనే మూడో ప్రయత్నంలో ఏకంగా ఫస్ట్‌ర్యాంక్ సాధించాడు.

**తొలి ప్రయత్నంలోనే రెండవర్యాంక్**

తొలి ప్రయత్నంలోనే రెండవర్యాంక్ సాధించిన అనిమేష్ ప్రధాన్ ఒరిస్సాకు చెందినవారు. ప్రస్తుతం ఢిల్లీలో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్‌లో ఉద్యోగం చేస్తు న్నారు. జీవితంలో అత్యంత ప్రధాన ఘడియలలో విధి విషాదాన్ని మిగిల్చినా, దానిని దిగమింగుకుని మొక్కవోని పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు ఒడిశాకు చెందిన 24ఏండ్ల అనిమేశ్ ప్రధాన్. తొమ్మిదేళ్ల వయసు లోనే తండ్రిని పోగొట్టుకున్న అనిమేశ్ సరిగ్గా సివిల్స్ ఇంటర్వ్యూ సమయంలో క్యాన్సర్‌తో బాధపడు తున్న తల్లి కన్నుమూసింది. అంతటి విషాద స్థితిలోనే బాధను భరిస్తూ లక్ష్య సాధన దిశగా సాగిపోయాడు. తొలి ప్రయత్నంలోనే సివిల్స్ సాధించడమే కాక, దేశంలోనే రెండో స్థానంలో నిలిచాడు. అనుగుల్ జిల్లా కేంద్రీయ విద్యాలయంలో చదివిన అనిమేశ్ రూర్కెలాలోని ఎన్ఐటీ లో కంప్యూటర్ ఇంజినీరింగ్ చేశాడు.

**తెలంగాణ బిడ్డకు మూడో ర్యాంకు**

మహబూబ్‌నగర్‌కు చెందిన అనన్యరెడ్డి 3వ ర్యాంకు సాధించారు. మహిళల విభాగంలో ఈమెదే ప్రథమ ర్యాంక్. 22సంవత్సరాలలోనే మొదటి ప్రయత్నంలో ఆమె అఖిల భారతస్థాయిలో 3వ ర్యాంక్ సాధించడం విశేషం. ఈమె మహబూబ్‌నగర్‌లో స్కూలు విద్య చేసింది. ఆ తరువాత ఉన్నతచదువులకు హైదరాబాద్ వెళ్ళింది. ఢిల్లీ యూనివర్సిటీ మిరిండా హౌస్ నుండి గ్రాడ్యుయేషన్ చేసింది. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే అనన్య ఆలిండియా 3వ ర్యాంకు సాధించటం విశేషం. గత సివిల్స్‌లో కూడా తెలంగాణ మహిళ 3వ ర్యాంక్ సాధించడం విశేషం.

**గ్రూప్-1 టాపర్‌కు 198వ ర్యాంకు :**

పశ్చిమగోదావరి జిల్లా సీసలికి చెందిన భానుశ్రీ లక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూషకు 198వ ర్యాంకు లభించింది. ఈమె గ్రూప్-1 పరీక్షల్లో ప్రథమర్యాంక్ సాధించి ప్రస్తు తం డిప్యూటీ కలెక్టర్‌గా శిక్షణలో ఉన్నారు. ఈమె ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు.

**అవమానభారం నుండి విజయపథం వైపు :**

ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయకృష్ణారెడ్డి సివిల్స్‌లో 780వ ర్యాంక్ సాధించాడు. ఆయన చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోయాడు. ఆయన నాయనమ్మ కూరల వ్యాపారం చేస్తూ కష్టపడి ఆయనను చదివించింది. 2012లో కృష్ణారెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. తనపై అధికారి అయిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తోటి ఉద్యోగుల ముందు అకారణంగా ఉదయకృష్ణారెడ్డిని దూషించాడు. దీనితో అవమాన భారంతో 2019లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి సివిల్స్ ప్రిపరేషన్ ప్రారంభించాడు. తన 4వ ప్రయ త్నంలో ర్యాంక్ సాధించాడు. ఐతే ప్రస్తుత ర్యాంకుకు కేంద్రసర్వీసుకు ఎంపి కయ్యే అవకాశం ఉంది కాని ఐఏఎస్ రాదు, అందువల్ల ఐఏఎస్ సాధించేవరకు తాను ప్రయత్నం కొనసాగిస్తానని ఉదయకృష్ణారెడ్డి పట్టుదలతో ఉన్నాడు.

**సారిక విజయగాథ :**

తల్లిదండ్రుల ప్రోత్సాహం, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత లక్ష్యాన్నైనా సాధించ వచ్చని నిరూపించినది కేరళకు చెందిన సారిక. సెరెబ్రల్‌పాల్సీ కారణంగా పుట్టుకతోనే కుడిచేతితో పాటు ఆమె నడుం కింద భాగం చచ్చుబడి పోయాయి. తల్లి సాయం లేనిదే ఏ పని చేయలేదు. అలాంటి బిడ్డ స్కూలుకి వెళ్ళ డమే గొప్ప విషయం. కానీ సారిక మాత్రం చిన్నప్పటి నుండీ శ్రద్ధగా చదివి మంచి మార్కులు తెచ్చుకుంది. తన అవకల్యం కారణంగా తోటి పిల్లలతో ఆడుకునే అవకాశం లేదు. ఐతే ఆమె దీన్ని మరిచి పోవటానికి పుస్తకాలతోనే ఎక్కువగా గడిపేది. సివిల్స్ గురించి విని ఈ పరీక్షలో హాజరైంది. అవగా హన లోపంతో మొదటి సారి అపజయం ఎదురైంది. తరువాత వికలాంగులకై రూపొందించిన ప్రత్యేక శిక్షణలో చేరి 922వ ర్యాంకు సాధించింది యువతకు స్ఫూర్తిగా నిలిచింది.

**కార్పొరేట్ టు సివిల్స్ ...**

నోయిడా నివాసి వార్దాఖాన్ తన కార్పొరేట్ ఉద్యో గాన్ని వదిలివేసి సివిల్స్ పరీక్షలకు ప్రిపేరైంది. ఆమెకు తాజా ఫలితాల్లో 18వ ర్యాంక్‌ను సాధించింది. 24 ఏళ్ల వార్దా ఖాన్ తన తొలి ప్రిఫరెన్స్‌గా ఇండియన్ ఫారిన్ సర్వీస్‌ను ఎంపిక చేసుకున్నది. ఢిల్లీ వర్సిటీలోని ఖల్సా కాలేజీ నుంచి బీకామ్ హానర్స్ చేసింది. తండ్రి తొమ్మిదేళ్ల క్రితం మరణించటంతో ఆమె తల్లి అన్నీ తనై పెంచింది. కార్పొరేట్ ఉద్యోగం తృప్తి పరచక పోవటంతో దానిని వదలి వేసి సివిల్స్ ప్రిపరేషన్‌పై టార్గెట్ పెట్టింది. ఈమె ఇంటి వద్దే ప్రిపేరయ్యారు, ఐతే ఓ ప్రైవేటు సంస్థ నుంచి ఏడాదిపాటు ఆన్‌లైన్ కోచింగ్ మాత్రం తీసుకున్నారు.

**సూచనలు :**

- సబ్జెక్టుపై పట్టు సాధించి స్థిరమైన ప్రయత్నాన్ని కొనసాగించాలి.
- విజయసాధనలో అపజయాలు సహజమే. అపజయాలు విజయానికి తొలిమెట్టుగా భావించాలి. నిజాయితీగా ప్రిపేర్ కావాలి.
- పాత ప్రశ్నాపత్రాలను విశ్లేషించి, పరీక్ష సిలబస్ ఆధారంగా ప్రిపేర్ కావాలి. నమూనా ప్రశ్నాపత్రా లను ప్రాక్టీస్ చేస్తూ ఎప్పటికప్పుడు ప్రిపరేషన్ మెరుగుపరచుకోవాలి.
- హార్డ్‌వర్క్‌ను నమ్ముకుంటే విజయం మీదే.
- ఆప్షనల్ ఎంపికలో మీ అభిరుచికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- టాప్ రాంకు సాధించిన అభ్యర్థులు తమకు పట్టున్న, గ్రాడ్యుయేషన్‌లో పరిచయం ఉన్న సబ్జెక్టులనే ఎంచుకున్నారు.

**కోచింగ్ తప్పనిసరి కాదు.**

- కోచింగ్ తప్పనిసరికాదు. ప్రణాళికా బద్ధంగా చదివితే కోచింగ్ లేకుండానైనా విజయం సాధించవచ్చు. రెండవ, 3వర్యాంక్‌తో పాటు అనేక మంది అభ్యర్థులు కోచింగ్ లేకుండా తొలి ప్రయత్నంలోనే ర్యాంక్ సాధించారు.
- కోచింగ్ సెంటర్లవారు ప్రకటించే ర్యాంకులన్నీ నిజం కావు. ఉదాహరణకు ఈసంవత్సరం తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 60మంది విజయం సాధించారని తెలుస్తోంది. హైదరాబాద్‌లోని ఓకోచింగ్ సెంటర్ ఏకంగా 150మంది తమ సంస్థ నుండి విజయం సాధిం చారని, మరో సంస్థ 120 మందికి ర్యాంకులు తెప్పించా మని ప్రకటించాయి. టాప్‌ర్యాంకుల అభ్యర్థు లను అన్నిసంస్థలు తమ అభ్యర్థులుగా ప్రకటించుకున్నాయి.
- కోచింగ్ ప్రిపరేషన్‌కు మార్గదర్శకంగా పనిచేస్తుదే కానీ కేవలం కోచింగ్ వల్ల ఉద్యోగం రాదని అభ్యర్థులు గమనించాలి.
- ఇటీవల కాలంలో సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యా ర్థుల సంఖ్య, ర్యాంకులు పెరగటం శుభ పరిణామం.



- డా॥ వి.సతీష్

**సివిల్స్ కటాఫ్ మార్కుల వివరాలు**

| | ప్రిలిమ్స్ | తుది మార్కులు (2025 మార్కులకు) | మెయిన్స్ (1750 మార్కులకు) |
|---|---|---|---|
| జనరల్ | 75.41 | 953 | 741 |
| ఇడబ్ల్యుఎస్ | 68.02 | 923 | 706 |
| ఓబిసి | 74.75 | 911 | 712 |
| యస్‌సి | 59.25 | 890 | 692 |
| యస్‌టి | 47.82 | 891 | 692 |
| పిడబ్ల్యుడి | 33.68 | 589 | 445 |

**సివిల్స్ టాప్ 5 రాంకర్ల వివరాలు**

| ర్యాంకు | పేరు | కేటగిరి | రాతపరీక్ష | ఇంటర్వ్యూ | మొత్తం | ఆప్షనల్ |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆదిత్య శ్రీవాత్సవ | జనరల్ | 899 | 200 | 1099 | ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ |
| 2. | అనిమేష్ ప్రధాన్ | జనరల్ | 892 | 175 | 1067 | సోషియాలజి |
| 3. | డి.అనన్యరెడ్డి | ఇడబ్ల్యుఎస్ | 875 | 180 | 1065 | ఆంత్రోపాలజీ |
| 4. | వి.కె. సిద్ధార్థ | జనరల్ | 874 | 185 | 1059 | ఆంత్రోపాలజీ |
| 5. | రుహానీ | జనరల్ | 856 | 193 | 1049 | ఎకనామిక్స్ |

# DSC/TET ENGLISH PREPARATION PLAN

(Continued from last week..)

**టెట్, డిఎస్‌సి పరీక్షల ప్రిపరేషన్‌లో భాగంగా వివిధ ముఖ్యమైన అంశాలు, వాటి నుంచీ ఎలాంటి ప్రశ్నలు వస్తున్నాయో గత వారం తెలుసుకున్నాం. మిగతా అంశాలతో పాటు, వివిధ టాపిక్‌లు వాటి వెయిటేజ్‌ల వివరాలు ఈ వారం తెలుసుకుందాం..**

**9. Clauses :**

Clauses types, main clause, subordinate clause, noun clause, adjective clause, adverb clause లను గుర్తించే విధంగా ప్రిపేర్ కావాలి. 'ఏ క్వశ్చన్ వర్డ్ వేస్తే, ఏ క్లాజ్ అవుతుంది' అనే అంశంపై దృష్టి సారించి క్లాజెస్ ఐడెంటిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. క్లాజెస్‌ని గుర్తించడంలో Conjuctionలు, Finite verbs కీలక పాత్ర పోషిస్తాయి.

1.Tell me how you found that out.
(TS-TET-2016)
The underlined part is a/an :
1. Noun Clause 2. Adverb Clause
3. Main Clause
4. Adjective Clause
Answer : 1) Noun Clause

**10. Synthesis of Sentences :**

Synthesis అంటే కలపడం. ఇచ్చిన రెండు sentencesని దానికి సరిపడా linker తో, meaning మారకుండా, tense మారకుండా ఒకే sentence లోకి తీసుకురాగలిగే సామర్థ్యం. ఈ topic బాగా రావాలంటే conjunctions, linkers-usage మీద బాగా పట్టుండాలి.

1. He was negligent and therefore the company suffered heavy losses. The Sentence can also be written as : (TS-TET-2016)
1. Though he was negligent, the company suffered heavy losses.
2. On account of his negligence, the company suffered heavy losses.
3. He being negligent, the company suffered heavy losses.
4. Inspite of his negligence, the company suffered heavy losses.
Answer : 2

**11. Subject-verb Agreement :**

ఈ టాపిక్‌లో Singular Subjects, Plural subjects, Singular Verbs, Plural verbs మీద command పెంచుకోవాలి. Always Singulars, always plurals, relative pronouns, one of, the only లాంటి అంశాలపై దృష్టి సారించాలి.

1. One of the shirts (A) that he purchased (B) are(C) costly(D).
Spot the error
Answer : C (Are)

**12. Determiners :**

Demonstratives, possessives, quantifiers, Articles, negatives, Numural's ఈ అంశాలన్ని determiners క్రిందకి వస్తాయి. ముఖ్యంగా Countable nouns ప్రక్కన, Uncountable noun ప్రక్కన ఏయే quantifiers ఉపయోగిస్తామో నిర్దిష్టమైన అవగాహన కలిగి ఉండాలి. అలాగే negatives, interrogatives, Positive లో ఉపయోగించే Quantifiers లాంటి వాటిమీద దృష్టి సారిస్తే మార్క్స్ సులభంగా పొందవచ్చు.

1. We haven't got ........ left. (TS-TET-2022)
1. Any butter 2. the butter
3. a butter 4. some butter.
Answer : 1 (any butter)

2. There's ............ use in complaining. They won't do anything about it. (TS-TET-2022)
1. a little 2. little
3. a few 4. few
Answer : 2 (little)

**13. Framing Questions :**

అభ్యర్థులకి Yes/No questionsని, 'Wh' questions, indirect questionsని సొంతంగా ప్రిపేర్ చేయడం తెలిసుండాలి. Question frame చేయునపుడు అందులో word order, punctuation, subject - helping verbs inversion, usage of 'WH' words మీద పూర్తి అవగాహన ఉండాలి.

**1. Identify the correct question for the reply, "No, they have to finance their own studies".**
1. Do they finance your studies?
2. Do students in your country get a grant?
3. Do you get credits for your exams?
4. Do you get a grant for your studies?
Answer : 2

**2. .................. Yesterday when you were at the office?**
1. Which did they ask you about.
2. When did they ask you about?
3. Whom did they ask you about?
4. Whom they did ask you about?
Answer : 3

**14. Conditions :**

If conditionals లో 4 రకాలు ఉన్నాయి. అందులో గల main clause, conditional clauseలు, model verb ఏ clauseలో వస్తుంది? sequence of tense ప్రకారం ఏ tense వస్తే, ఏ model రావాలి? type 1,2,3,4 clauseల్లో main clauseలో ఏ tense వస్తుంది? దానికి అనుగుణంగా if clause లో ఏ tense రావాలి అనే అంశాలపై దృష్టి సారించాలి.

మరీ ముఖ్యంగా If లేకుండా if clause రాయడం, if clause ని 'unless' clause లోకి మార్చడం, unless clause లో not' rules వంటి అంశాల మీద ప్రశ్నలు వస్తే అభ్యర్థులు క్లిష్టంగా లోనయ్యి మార్కులు పోగొట్టు కుంటున్నారు. ఒకరి బలహీనత మీకు బలంగా మారాలంటే ఈ అంశాలపై కూడా పట్టు సాధించాల్సిందే.

1. If someone ............. me, I would inform the police immediately.
(TS-TRT-2018)
1. try to cheat
2. tried to cheat
3. had tried to cheat
4. will try to cheat.
Answer : 2

**2. Choose the correct sentence**
(TS-TET-2022)
1. Had I not seen this with my eyes, I would have not believed it.
2. Had I seen with my eyes, I would have not believed it.
3. Had I not seen this with my eyes, I would have believe it.
4. Had I not seen this with my eyes, I would not have believed it.
Answer : 4



**15. Proverbs :**

మనం చిన్నప్పటి నుండి ఎన్నోరకాల Proverbs ని విని వుంటాం. వాటితో పాటు డైలీ ఒక ప్రోవెర్బ్‌ని బట్టీ పట్టి, దాని మీనింగ్, అందులో గల grammatical terms గ్రహించగలగాలి. Proverbs తో పాటు ఒక్కోసారి దాంట్లో గల grammatical parts మీద కూడా ప్రశ్నలు అడగవచ్చు.

**1. ................ knowledge is dangerous thing.** (TS-TET)
1. Little 2. A little
3. The little 4. The few
Answer : 2

**2. Choose the grammatically correct sentence.**
1. Honesty is best policy.
2. The honesty is the best policy.
3. The honesty is best policy.
4. Honesty is the best policy.
Answer : 4

**16. Errors :**

Errors లేదా correction of sentences అనేది ప్రత్యేకంగా ప్రిపేర్ అయ్యేది కాదు. మనం నేర్చుకున్న వాటిమీద నుండే ప్రశ్నలు అడిగే టాపిక్ ఇది. కాబట్టి అభ్యర్థులు ఎర్రర్స్‌లో మార్క్ పోగొట్టుకోకుండా ఉండాలంటే, ప్రతి concept క్షుణ్ణంగా చదవాల్సి ఉంటుంది. ఒక సెన్టెన్స్ తీసుకొని దాన్ని 4 పార్ట్స్‌గా విభజించి, అందులో ఏ పార్ట్ లో ఎర్రర్ ఉందో కనిపెట్టమని అడుగుతారు. ఇలాంటి ప్రశ్నలకు ఆన్సర్ చేయాలంటే అభ్యర్థులకి అన్నీ కాన్సెప్ట్స్ మీద పరిపూర్ణమైనటువంటి అవగాహన తప్పక అవసరం.

**1. In summer(A) days are (B) warm than(C) nights (D).**
**Spot the error. TS TET**
1. C 2. D 3. A 4. B
Answer : 1. (C); warm than

**17. Punctuation :**

full stop, Comma, question marks, colon, semi colon, hyphen, inverted commas, capital letters, apostrophe etc., ఏ విధంగా ఎక్కడెక్కడ ఉపయోగించాలో దృష్టి సారించాలి. Letter writing, direct speech, absolute cases వంటి అంశాలలో వచ్చే punctuation marks మీద ఎక్కువ సాధన చేయాలి.

**1. Capital letters are not used....**
(TS-TET-2017)
1. to begin each fresh line of poetry.
2. to begin a sentence
3. to begin all adjectives, which describe God.
4. to write the pronoun "I" and the interjection "O".
Answer : 3

**18. Composition :**

ఈ topic లో paragraph, diary, expansion, precis writing, essay writing, letter writing, message, notice, article and report writing etc., అంశాలు ఉంటాయి. ప్రతి అంశంలో ఉండే పార్ట్స్, రూల్స్, లక్షణాలు, punctuation, formats మీదపూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఫలానా అంశాన్ని రాయడానికి గల ముఖ్య ఉద్దేశ్యం పట్ల కూడా దృష్టి సారించాలి. ఒక అంశానికి, మరొక అంశానికి గల తేడాలు, పోలికలు గుర్తిస్తూ ప్రత్యేక నోట్స్ ప్రిపేర్ చేసుకోవడం వలన మంచి మార్కులు సాధించే అవకాశం ఉన్నది.

**1. One of the features of diary writing is :** (TS - TET - 2017)
1. Maintaining proper lay out of the text.
2. design and graphics.
3. use of polite language.
4. Use of language appropriate to mood.
Answer : 4

**19. Vocabulary :**

గ్రామర్ పార్ట్ అనునది 'కొన్ని రోజులు బాగా చదివి, సాధన ద్వారా సాధించగలిగే' అంశం. కానీ వకాబులరీ అనేది ఒక్కసారిగా నేర్చుకోలేం. అప్పటికప్పుడు అస్సలు నేర్చుకోలేం. టెక్స్ట్‌బుక్స్‌లో ఉన్న Spellings, Synonyms, Antonyms, Pronounciation అంశాలు ఒకేసారి ప్రిపేర్ కావటం వల్ల సమయం ఆదా చేసుకోవచ్చు. అంటే ఒక వర్డ్ చదివేటపుడు దాని Pronounciation, Silent letters, Spelling, Meaning, antonym, part of speech etc., అంశాలు కలిపి చదవాలి. Homonyms, homophones కి తేడా, word formation, i.e., suffixes, prefixes, derivatives, contextual meaning of words etc., text books పరిధి దాటి ప్రిపేర్ కావాల్సి ఉంటుంది.

# DSC/TET ENGLISH PREPARATION PLAN

**1. As she is a <u>prudent</u> house keeper, everything is placed in order.**
Antonym to the underlined word is (TS-TRT-2018).
1. Careless 2. Careful
3. Active 4. Intelligent
Answer : 1

**2. In which of the following words is "H" pronounced?**
1. Hour 2. How
3. Honest 4. Honour
Answer : 2 (How)

## English Weightage in TET/TRT

| Sl. No. Contents | TET 16 | TET 17 | TRT 18 | TRT 18 | TET 22 | Total |
|---|---|---|---|---|---|---|
| 1. PARTS OF SPEECH | | | | | | |
| i) Noun | - | 1 | 1 | 1 | - | 3 |
| ii) Pronoun | - | - | - | - | 1 | 1 |
| iii) Verb | 1 | 1 | 1 | 1 | - | 4 |
| iv) Adverb | 2 | 1 | - | - | - | 3 |
| v) Adjective | 1 | - | 1 | - | 3 | 5 |
| vi) Preposition | - | - | 2 | 4 | 2 | 8 |
| vii) Conjunction | - | - | - | - | 1 | 1 |
| viii) Interjection | - | - | - | - | - | 0 |
| 2. TENSES | - | - | 2 | 1 | - | 3 |
| 3. ARTICLES | - | - | 1 | 1 | - | 2 |
| 4. Degrees of Comparision | - | 1 | 2 | - | 1 | 4 |
| 5. Speech | 1 | - | 2 | 1 | 1 | 5 |
| 6.Questions & Question Tags | - | 1 | 1 | - | 1 | 3 |
| 7. Voice | - | - | 1 | 2 | 1 | 4 |
| 8. Clauses : | - | - | - | - | - | 0 |
| i) Noun Clause | 1 | - | - | - | - | 1 |
| ii) Adjective Clause | - | - | - | - | - | 0 |
| iii) Adverb Clause | - | - | - | - | - | 0 |
| iv) Non finite Clause | - | - | - | 1 | - | 1 |
| 9. If Clause | - | - | 1 | - | 1 | 2 |
| 10. Types of Sentences | - | - | - | - | - | 0 |
| 11.Transformation of Sentences | 2 | - | - | - | - | 2 |
| 12. Forms of Sentences | - | - | - | 1 | - | 1 |
| 13. Word Order | - | - | - | 1 | - | 1 |
| 14. Composition | - | 1 | - | - | - | 1 |
| 15. Errors | 2 | 1 | 1 | 1 | 1 | 6 |
| 16. Sequence of Sentences | 1 | 1 | - | - | - | 2 |
| 17. Language Function | - | 1 | - | - | - | 1 |
| 18. Figure of Speech | - | - | - | - | 1 | 1 |
| 19. Punctuation | - | 1 | - | - | - | 1 |
| 20. Cloze Test | 5 | 5 | - | - | 5 | 15 |
| 21. Reading Comprehension | 5 | 5 | - | 2 | 5 | 17 |
| 22. Synonyms | 1 | - | 1 | - | - | 2 |
| 23. Antonyms | - | - | 1 | - | - | 1 |
| 24. Spellings | - | - | - | 1 | 1 | 2 |
| 25. Phrasal Verbs | - | - | 1 | - | 1 | 2 |
| 26. One word Substitution | - | - | - | 1 | - | 1 |
| 27. Idiomatic Expression | 1 | 1 | - | 1 | 1 | 4 |
| 28. Word Formation | - | 1 | - | - | - | 1 |
| **METHODOLOGY** | | | | | | |
| 1. Aspects of English | - | 1 | 4 | 2 | 1 | 8 |
| 2. Objectives of Teaching English | - | - | - | 1 | - | 1 |
| 3. Phonetics | 1 | 1 | - | 1 | 1 | 4 |
| 4. Language Skills | 1 | - | - | 1 | 1 | 3 |
| 5. Approaches, Methods and Techniques | 1 | - | 2 | 4 | 1 | 8 |
| 6. Teaching of Structures & Vocabulary | 1 | 2 | - | - | 1 | 4 |
| 7. TLM | - | - | - | - | - | 0 |
| 8. Lesson Planning | - | - | - | - | - | 0 |
| 9. Curriculum and Text book | - | - | - | 2 | - | 2 |
| 10.Evaluation | 3 | 3 | - | 1 | 1 | 8 |

**20. Figure of Speech :**

ఇందులో భాగంగా simile, metaphor, personification, oxymoron, euphemism etc., అంశాలు ఉంటాయి. వీటికి గల ప్రధాన లక్షణాన్ని గుర్తించి, ఎక్కువ examples సాధన చేయడం వల్ల ఈ అంశాలపై పట్టు సాధించవచ్చు.

1. I like apples, but they don't like me.
The figure of speech used in the expression is :
1. Euphemism 2. Personification
3. Metaphor 4. Oxymoron
Answer : 4

**21. Phrasal Verbs :**

అభ్యర్థులకి సెర్చ్ చేసి చదివే ఓపిక లేక, స్థిరత్వం maintain చేయలేక మార్కు పోగొట్టుకున్న topic ఇది. Phrasal verbs - usages, meanings చదివి నోట్స్ ప్రిపేర్ చేసుకొని చదవాల్సి ఉంటుంది. అన్ని ఒకేసారి కాకుండా,



ప్రతిరోజూ కొన్ని phrasal verbsని, ఒక సెన్టెన్స్‌ని చదివి, మరుసటిరోజు రివిజన్ చేసుకోవటం వల్ల గుర్తుంచుకోవచ్చు. టెక్స్ట్‌బుక్స్ పరిధి దాటి ఈ టాపిక్స్ చదవాల్సి ఉంటుంది.

**1. No one believed him at first, but he .......... to be correct.**
1. found out. 2. turned out.
3. worked out. 4. came out.
Answer : 2

**2. I wen't to the station to <u>say good bye to</u> my grandmother.**
Choose the correct phrasal verb instead of the underlined word.
1. See off 2. Drop off
3. Put off 4. Dash off.
Answer : 1

**22. IDIOMS (జాతీయాలు) :**

"Idioms" యొక్క meanings, word order చాలా ప్రధానం. Idioms యొక్క inner meaning పట్టుకోగలిగితే ప్రిపేర్ కాకున్నా answer చేయవచ్చు. నా ఉద్దేశ్యం ఈ టాపిక్ ప్రిపేర్ అవకండి అని చెప్పడం కాదు. ప్రిపేర్ అయితే ఇంకా సులువుగా idioms గుర్తుంచు కోవచ్చు' అని చెప్పడం.

**1. The expression 'to turn over a new leaf means'.** (TS-TET-2022)
1. To change one's behaviour for the better.
2. To take a decision.
3. To read something carefully.
4. To be cautions.
Answer : 1.

**23. One word Substitutions**

ఒక sentence ప్లేస్‌లో కేవలం ఒక word substitute చేయటమే one word substitute. ఇవి టెక్స్ట్‌బుక్‌తో పాటు టెక్స్ట్‌బుక్స్ పరిధి దాటి చదవడం, ptrevious year questions కూడా ప్రిపేర్ కావటం వల్ల మంచి మార్కులు సాధించవచ్చు.

1. A person who leads a simple, austere life, avoding luxury is known as : (TS-TRT-2018)
1. altruist 2. aesthete
3. conservative 4. ascetic
Answer :4

**24. Sequencing of the sentences in the given Paragraph :**

నాలుగు లేదా ఐదు వాక్యాలున్న ఒక ప్రశ్నని, ఆ ఐదు వాక్యాలని ఏది ముందు? ఏది తర్వాత? starting sentence, introductory sentence, Concluding sentence etc., లను గుర్తించి లాజిక్ గా ఆన్సర్ చేయవచ్చు. దీంట్లో ఒక సెన్టెన్స్‌కి మరో సెన్టెన్స్‌కి గల లింకులు లేదా సీక్వెన్స్‌ని గుర్తించి ఇచ్చిన 5 సెన్టెన్స్‌ని ఒక ఆర్డర్‌లో పెట్టాల్సి ఉంటుంది. అభ్యర్థులకి సమయం ఆదా కావాలంటే ప్రతిరోజు కొన్ని ప్రశ్నల్ని సాధన చేయాలి.

1. The exchanges of a conversation between two people are given below in a jumbled order. Identify their right order to make a meaningful conversation.
a) Not too well
b) I'm beginning to hate my job
c) Hi George! How have you been?
d) How come? What's the matter?
e) I thought you quite liked it.
1. c,a,d,b,e 2. c,d,a,e,b
3. b,c,e,a,b 4. d,b,c,e,a
Answer : 1

**25. Reading Comprehension:**

ఇవ్వబడిన Passage యొక్క ఉద్దేశ్యం, లక్ష్యం మొదట గ్రహించగలగాలి. అంటే దేనికి సంబంధించినది అని. మొదట పాసేజ్ ని 2/3 సార్లు చదవాలి. మొదట రీడింగ్‌లో మనకు పాసేజ్ యొక్క సారాంశం అర్థం అవుతుంది. 2 లేదా 3వ రీడింగ్‌లో ప్రతి పదాన్ని అర్థవంతంగా చదవాలి. చదివేటపుడు కీ వర్డ్స్, ఇటాలిక్ వర్డ్స్, బోల్డ్ వర్డ్స్ ఉంటే వాటిమీద కొంచెం ఏకాగ్రత ఉంచాలి. ఈ విధంగా వర్డ్ టు వర్డ్ మీనింగ్‌తో చదవటం వల్ల ప్రశ్న చదవగానే answer/ related answer ఫలానా చోట ఉంది అనే స్పార్క్ మనకు వస్తుంది. Reading comprehensionలో ఆన్సర్ దొరకడం కష్టం అనిపించినపుడు వేరే ప్రశ్నకి/ వెళ్ళటం బెటర్. తద్వారా టైమ్ వేస్ట్ కాకుండా ఉంటుంది. కొన్నిసార్లు పాసేజ్‌లోని వర్డ్స్‌కి synonyms, antony ms, one word substitutions etc., వంటి అంశాలు కూడా జోడించి అడగవచ్చు.



**Karthik Nitturu**
English Faculty
Anantapur

# విద్య, ఉద్యోగ సమాచారం



**రైల్వేలో 4,660 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ**

దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో భారీగా ఉద్యోగాల భర్తీకి రైల్వేశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు, రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ లలో మొత్తం 4,660 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతి, ఎస్సై ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

పోస్టుల వివరాలు : ఎస్సై, కానిస్టేబుల్

మొత్తం పోస్టుల సంఖ్య : 4,660

ఆర్ఆర్‌బీ రీజియన్లు : అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.

అర్హతలు : దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతి, ఎస్సై ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

ఎంపిక : రాత పరీక్ష, సీబీటీ, ఫిజికల్ ఎఫీషియెన్సీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, సర్టిఫికేట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక ఉంటుంది.

వేతనం : పోస్టులను బట్టి రూ.21,700 నుంచి రూ.35,000 వరకు

వయోపరిమితి: కానిస్టేబుల్ పోస్టులకు 18-28, ఎస్సై పోస్టులకు 20-28 సంవత్సరాలు

దరఖాస్తు ఫీజు: ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250. ఇతరులకు రూ.500.

దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం : ఏప్రిల్ 15,2024

దరఖాస్తులకు చివరితేదీ : మే 14,2024

వెబ్‌సైట్ : https://rpf.indianrailways.gov.in/RPF

**చార్టెడ్ అకౌంటెన్సీ (సీఏ)పరీక్షల అడ్మిట్ కార్డులు విడుదల**

దేశవ్యాప్తంగా మే నెలలో జరిగే చార్టెడ్ అకౌంటెన్సీ (సీఏ) ఫైనల్, ఇంటర్మీడియెట్ పరీక్షల అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. htpps:// eservices. icai.org లో రిజిస్ట్రేషన్ నంబర్, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి అడ్మిట్‌కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్ వివరాలు**

ప్రపంచవ్యాప్తంగా క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ఏప్రిల్ 10న విడుదలైనాయి. బ్రిటన్‌కు చెందిన ససెక్స్ విశ్వవిద్యాలయం మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. భారతదేశానికి చెందిన మూడు యూనివర్సిటీలు టాప్ 50లో చోటు దక్కించుకున్నాయి. అహ్మదాబాద్ (ఐఐఎం) టాప్ -25లో, బెంగళూరు(ఐఐఎం), కలకత్తా(ఐఐఎం)కు టాప్ 50లో చోటు దక్కాయి. మొత్తం 69 భారతీయ విశ్వవిద్యాలయాలు 424 ఎంట్రీలతో సబ్జెక్ట్ వారీగా QS వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్‌లో చేరాయి. (గత సంవత్సరం 355 భారతీయ ఎంట్రీలు ఉన్నాయి.) అత్యధిక ర్యాంకుల్లో JNU, IIT-బాంబే, IIT మద్రాస్ ఉన్నాయి.

జాబితాలో చోటు లభించిన విశ్వవిద్యాలయాల సంఖ్య (69) పరంగా ఆసియాలో భారతదేశం 2వ స్థానంలో నిలిచింది. చైనా (101) మొదటి స్థానంలో ఉంది.

**ప్రపంచంలోని మొదటి ఐదు విశ్వవిద్యాలయాలు:**

బ్రిటన్‌కు చెందిన ససెక్స్ విశ్వవిద్యాలయం 96.9 పాయింట్లతో ప్రపంచంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. యూనివర్శిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్, ఎస్ఓఏఎస్ యూనివర్శిటీ ఆఫ్ లండన్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, యూనివర్శిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్ మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి.




**ఏపీ టెన్త్ ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత**

ఏపీ టెన్త్ ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఉత్తీర్ణత పొందిన మొత్తం 5,34,574 విద్యార్థుల్లో 69.26 శాతం మంది ఫస్ట్ క్లాస్, 11.87 శాతం సెకండ్ క్లాస్, 5.56 శాతం థార్డ్ క్లాస్‌లో పాసైయ్యారు. 2803 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత పొందాయి. ఈ స్కూల్స్‌లో ప్రభుత్వ పాఠశాలలు 12, జిల్లా పరిషత్ పాఠశాలలు 436, మోడల్ స్కూల్స్ 37, మున్సిపల్ స్కూల్స్ 8, రెసిడెన్సియల్ స్కూల్స్ 28, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ 42, ట్రైబల్ స్కూల్స్ 28, కేజీబీవీ స్కూల్స్ 75, బీసీ స్కూల్స్ 54, ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్ 26, ప్రైవెట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ 1988, ఆశ్రమ పాఠశాలలు 69 ఉన్నాయి. 17 పాఠశాలల్లో జీరో ఉత్తీర్ణత నమోదైంది.

**అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్**

ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించారు. మే 24 నుంచి జూన్ 3 వరకు పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి. అప్లికేషన్ ప్రాసెస్ ప్రారంభం అయింది. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్దులు సంబంధిత స్కూళ్ల ద్వారా మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలి.

**599 మార్కులు సాధించి టాప్ ర్యాంకర్**

ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో మొత్తం 600 మార్కులకు గానూ 599 మార్కులు సాధించి ఏలూరు జిల్లాకు చెందిన ఆకుల వెంటక నాగ సాయి మనస్వి టాప్ ర్యాంకర్‌గా నిలిచింది. ఆమె అన్ని సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించింది. హిందీ సబ్జెక్ట్‌లో మాత్రం వందకు 99 మార్కులు వచ్చాయి.

**ఏపీ సెట్ 2024 అడ్మిట్‌కార్డులు విడుదల.**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్) 2024 అడ్మిట్‌కార్డులు విడుదలయ్యాయి. సెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈమెయిల్ ఐడీ లేదా మొబైల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి అడ్మిట్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరీక్ష కేంద్రాల్లో ఏప్రిల్ 28వ తేదీన పరీక్ష జరుగుతుంది.

రాష్ట్రంలోని కాలేజీలు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీలెక్చరర్లుగా ఉద్యోగం పొందాలంటే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్)లో అర్హత పొందాల్సి ఉంటుంది. ఈ పరీక్షను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. సెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపర్‌లో జనరల్ స్టడీస్ 50 ప్రశ్నలకు 100 మార్కులు, పేపర్ 2లో 100 ప్రశ్నలకు 200 మార్కులు ఉంటాయి. మూడు గంటల వ్యవధిలో పరీక్ష జరుగుతుంది.

**సీయూఈటీ-యూజీ 2024 పరీక్ష షెడ్యూల్ విడుదల**

దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలు, ఇతర విద్యాసంస్థల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే సీయూఈటీ-యూజీ 2024 తేదీలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా మొత్తం 261 కేంద్ర, రాష్ట్ర, ప్రైవేటు యూనివర్సిటీల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఈ పరీక్షకు దాదాపు 13.4లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 63 సబ్జెక్టులకు ఏడు రోజుల్లో మే 15 నుంచి 24వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. ఎక్కువగా దరఖాస్తులు వచ్చిన 15 సబ్జెక్టులకు ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుంది. మిగిలిన 48 సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు.

**నీట్ పీజీ 2024 ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం..**

న్యూఢిల్లీలోని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) 2024-25 విద్యా సంవత్సరానికి గానూ దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ పీజీ) 2024 పరీక్ష నోటిఫికేషన్ విడుదలైంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు మే 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 23వ తేదీన నీట్ పీజీ పరీక్ష నిర్వహిస్తారు. ఈప్రవేశపరీక్ష ద్వారా ఎండీ/ఎంఎస్/ పీజీ డిప్లొమా తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)-పీజీ 2024కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్ డిగ్రీ లేదా ప్రొవిజనల్ ఎంబీబీఎస్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి. ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ లో మే 6, 2024వ తేదీ రాత్రి 11.55 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. పరీక్ష రుసుము కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.3500. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.2500 చొప్పున చెల్లించాలి.

**రాత పరీక్షా విధానం**

నీట్ పీజీ 2024 పరీక్ష ఆన్‌లైన్‌లో ఉంటుంది. మొత్తం 200 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు 4 మార్కుల చొప్పున కేటాయిస్తారు. ప్రతి తప్పుడు సమాధానానికి 1 మార్కు చొప్పున నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. పరీక్ష మొత్తం మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నల రూపంలో జరుగుతుంది. ప్రశ్నాపత్రం కేవలం ఇంగ్లిష్ మ్యాధ్యమంలో మాత్రమే ఉంటుంది. మొత్తం 3 గంటల 30 నిమిషాల వ్యవధిలో పరీక్ష ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు**

- ఆన్‌లైన్ దరఖాస్తులకు ప్రారంభ తేదీ: ఏప్రిల్ 16, 2024.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: మే 06, 2024.
- అడ్మిట్ కార్డుల విడుదల తేదీ: జూన్ 18, 2024.
- నీట్ పీజీ 2024 పరీక్ష తేదీ: జూన్ 23, 2024.
- నీట్ పీజీ 2024 పరీక్ష ఫలితాల వెల్లడి తేదీ: జూలై 15, 2024.
- ఇంటర్న్ షిప్ కంప్లీషన్ కటాఫ్ తేదీ: ఆగస్ట్ 15, 2024.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ స్కాలర్‌షిప్**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రాడ్యుయేషన్,డిప్లొమా, మాస్టర్స్ డిగ్రీ/ పీజీ చదువుతున్న వారికి స్కాలర్‌షిప్ అందిస్తోంది. వివరాలు...

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ స్కాలర్‌షిప్ అండర్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం**

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ చదువుతున్న వారు అర్హులు. 10, 12వ తరగతి, డిప్లొమా చేస్తున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

స్కాలర్‌షిప్: డిప్లొమా వారికి రూ.20,000, అండర్ గ్రాడ్యుయేషన్-రూ.30,000, ప్రొఫెషనల్ కోర్సులు-రూ.50,000 చెల్లిస్తారు.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్ స్కాలర్‌షిప్ పీజీ ప్రోగ్రాం**

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ/ పీజీ చదువుతున్న వారు అర్హులు.


స్కాలర్‌షిప్: పీజీ కోర్సులు చేస్తున్న వారికి రూ.35,000, ప్రొఫెషనల్ పీజీ కోర్సులు-రూ.75,000 చెల్లిస్తారు.

ఎంపిక విధానం: అభ్యర్థుల కుటుంబ ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుని, సంస్థ నిబంధనల ఆధారంగా ఎంపిక ఉంటుంది.

దరఖాస్తువిధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేది: ఆగస్టు 31, 2022





APPSC Group -1 Prelims General Studies

# INDIAN GEOGRAPHY

(గతవారం తరువాయి)

**108.భారతదేశంలో షోలాలు :**

1. బస్తర్ ప్రాంతంలో కనిపించే ఉష్ణమండల అడవులు
2. అండమాన్ మరియు నికోబార్ దీవుల ఉష్ణమండల సతతహరిత అడవులు
3. ఈశాన్య రాష్ట్రాల్లో తేమతో కూడిన ఆకురాల్చే అడవులు
4. అనైమలై మరియు పళని కొండలలోని సమశీతోష్ణ అడవులు

**109.ఆంధ్రప్రదేశ్‌లో ధార్వార్ రకాల శిలలు ఇక్కడ కనిపిస్తాయి :**

1. కృష్ణా బేసిన్
2. గోదావరి డెల్టా ప్రాంతం
3. కర్నూలు ప్రాంతం
4. చిత్తూరు మరియు నెల్లూరు ప్రాంతం

**110. క్రింది వాటిని జతపరచండి :**

జాబితా-1 జాబితా-2
(ఆంధ్రప్రదేశ్‌లో వన్యప్రాణుల అభయారణ్యం) (అంతరించిపోతున్న జాతులు)

ఎ. కోరింగ 1. బట్టమేకపక్షి
బి. గుండ్ల బ్రహ్మేశ్వరం 2. కలివికోడి
సి. రోళ్లపాడు 3. ఉప్పునీటి మొసలి
డి. శ్రీలంకమల్లేశ్వర 4. పులి

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-1, సి-4, డి-3
3. ఎ-3, బి-1, సి-4, డి-2
4. ఎ-3, బి-4, సి-1, డి-2

**111.క్రింది వాటిని జతపరుచుము**

జాబితా-1 జాబితా-2
(వేటగాళ్ళు/సంచార తెగలు) (ప్రాంతం)

ఎ. పిగ్మీలు 1. తూర్పు ఆఫ్రికా
బి. మసాయి 2. కాంగో బేసిన్
సి. సెమాంగ్స్ 3. బోర్నియో
డి. పునన్ 4. మలేషియా

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-1, సి-4, డి-3
3. ఎ-3, బి-1, సి-4, డి-2
4. ఎ-3, బి-4, సి-1, డి-2

**112.భారతదేశపు భాషా వైవిధ్యం పై తప్పైన ప్రకటనను గుర్తించండి -**

1. 1961 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 1652 భాషలు మాతృభాషలుగా జాబితా చేయబడ్డాయి.
2. కచ్చి మరియు సింధీ ఇండో-యూరోపియన్ భాషలు.
3.ఆస్ట్రిక్ భాషలను జార్ఖండ్‌లోని గిరిజన సమూహాలు మాట్లాడతారు.
4. దార్జీ అనేది ఒక సైనో టిబెటన్ భాష

**113.క్రింది వాటిని జతపరచండి**

జాబితా-1 జాబితా-2
(పోడు వ్యవసాయం)(చేసే ప్రాంతం)

ఎ. లడాంగ్ 1. మధ్య అమెరికా
బి. మిల్పా 2. ఇండోనేషియా
సి. రోకా 3. మధ్య ఆఫ్రికా
డి. మసోల్ 4. బ్రెజిల్

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-1, సి-4, డి-3
3. ఎ-3, బి-1, సి-4, డి-2
4. ఎ-3, బి-4, సి-1, డి-2

**114.క్రిందివి ప్రపంచంలోని ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ ప్రాంతాలు :**

1. అట్లాంటిక్ తీర ప్రాంతం : అమెరికా సంయుక్త రాష్ట్రాలు
2. యురల్ ప్రాంతం : రష్యా
3. రుర్ ప్రాంతం : తూర్పు ఐరోపా
4. ఈశాన్య మరియు మధ్య భాగాలు : యునైటెడ్ కింగ్‌డమ్

పైన పేర్కొన్న వాటిలో ఏవి సరిగ్గా సరిపోలినవి?

1. 1,2 మరియు 3 2. 1,2 మరియు 4
3. 1,3 మరియు 4 4. 1,2,3 మరియు 4

**115.రష్యాలో ట్రాన్స్-సైబీరియన్ రైల్వే ఈ స్టేషన్ల మధ్య ఉంటుంది.**

1. మాస్కో నుండి వ్లాడివోస్టాక్ వరకు
2. మాస్కో నుండి ఖబరోవ్స్క్ వరకు
3. సెయింట్ పీటర్స్‌బర్గ్ నుండి వ్లాడివోస్టాక్ వరకు
4. సెయింట్ పీటర్స్ బర్గ్ నుండి ఖబరోవ్స్క్ వరకు

**116.భారతదేశంలోని ఈ క్రింది రాష్ట్రాలను పరిగణించండి :**


1. పంజాబ్ 2. ఒడిశా
3. హర్యానా 4. తమిళనాడు

పై రాష్ట్రాలలో వేటిలో భూగర్భ జలాల వినియోగం సాపేక్షంగా ఎక్కువగా ఉంది?

1. 1,2 మరియు 3 2. 1,2 మరియు 4
3. 1,3 మరియు 4 4. 1,2,3 మరియు 4

**117.భారతదేశంలో గోధుమపంట సాగుపై తప్పైన ప్రకటన గుర్తించండి :**

1.ఇదిరెండవ అతి ముఖ్యమైన ఆహారధాన్యాల పంట.
2. ఇది పెరుగుతున్న కాలంలో ఒక చల్లని వాతావరణం అవసరమయ్యే రబీ పంట.
3. ఇది ప్రధానంగా గంగా-సట్లేజ్ మైదానాలలో పెరుగుతుంది.
4. దక్కన్‌లోని నల్లరేగడి నేల ప్రాంతం గోధుమ సాగుకు అనుకూలం కాదు.



**118.భారతదేశంలోని ఈ క్రింది చమురు క్షేత్రాలను పరిగణించండి**

1. దిగ్బోయ్ 2. మోరన్
3. కలోల్ 4. నహర్కటియా

పైన పేర్కొన్న చమురు క్షేత్రాలలో ఏవి అస్సాంలో ఉన్నాయి?

1. 1,2 మరియు 3 2. 1,2 మరియు 4
3. 1,3 మరియు 4 4. 1,2,3 మరియు 4

**119.భారతదేశంలో చాలావరకు జ్యూట్ మిల్లులు ఇక్కడ ఉన్నాయి.**

1. దామోదర్ నదీ ప్రాంతం
2. సుబర్ణరేఖ నదీ ప్రాంతం
3. హుగ్లీ నదీ ప్రాంతం
4. బ్రహ్మపుత్ర నదీ ప్రాంతం

**120.ఆంధ్రప్రదేశ్‌లోని ఈ క్రింది పూర్వ జిల్లాలను పరిగణించండి**

1. పశ్చిమగోదావరి 2. తూర్పు గోదావరి
3. విశాఖపట్నం 4. శ్రీకాకుళం

పైన పేర్కొన్న ఏ జిల్లాల్లో కాఫీ తోటలు ప్రధానంగా తమ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయి?


1.1 2 మరియు 3 2. 2 మరియు 3 మాత్రమే
3. 1,3 మరియు 4 4. 3 మరియు 4 మాత్రమే

**జవాబులు :**

| | | | |
|---|---|---|---|
| 108)4 | 109)4 | 110)4 | 111)2 |
| 112)4 | 113)2 | 114)2 | 115)3 |
| 116)3 | 117)4 | 118)2 | 119)3 |
| 120)2 | | | |

## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్ (suryaapragna71@gmail.com) కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**



## ఇండియన్ పాలిటీ

**1. రాజ్యాంగంలో నిబంధన 17 దేనికి సంబంధించినది**
జ : అంటరానితనం నేరం
**2. ప్రప్రథమంగా ప్రాథమిక హక్కులు ఎన్ని**
జ. ఏడు (7)
**3.ఇంటివద్ద ఓటు హక్కు ఉపయోగించు కోవాలి అంటే ఎంత వయసు ఉండాలి**
జ. 85 సంవత్సరాలు
**4. భారత రాష్ట్రపతికి ఉన్న మరో అధికారం**
జ. వీటో అధికారం
**5. ఉపరాష్ట్రపతికి ఏ హోదాలో జీతం చెల్లిస్తారు**
జ. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో
**6. కేంద్రజాబితా లోని అంశాలు ఎన్ని**
జ. 99
**7. అడ్వకేట్ జనరల్ ఎవరి తరపున వాదిస్తాడు**
జ. రాష్ట్ర ప్రభుత్వం తరపున
**8. ఆడిటర్ జనరల్ ఎవరి తరపున వాదిస్తాడు**
జ. కేంద్రప్రభుత్వం తరపున
**9. ఆర్థిక సంఘమును తెలుపు ఆర్టికల్ (నిబంధన )**
జ. 280
**10.రెండు సార్లు తాత్కాలిక ప్రధానిగా వ్యవహరించినది.**
జ. గుల్జరీ లాల్ నంద
**11.మూడు అత్యున్నత పదవులు (రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్)గా వ్యవహరించినది**
జ. శంకర్ దయాల్ శర్మ
**12. భారత దేశానికి కేవలం 13 రోజులు ప్రధానిగా చేసిన వ్యక్తి ఎవరు?**
జ. అటల్ బిహారీ వాజ్ పేయి
**13. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ గవర్నర్**
జ. జస్టిస్ అబ్దుల్ నజీర్
**14.భారత్ లో ఓటు వేయదానికి వయో పరిమితి**
జ.18 సంవత్సరాలు
**15. ప్రస్తుతం ప్రాథమిక హక్కులు ఎన్ని**
జ ఆరు (6)
**16. ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు వీటిలో దేనికి విలువ ఎక్కువ?**
జ. ప్రాథమిక హక్కులు
**17. ఆదేశ సూత్రాలను ఏ దేశం నుండి గ్రహించారు**
జ. ఐర్లండ్
**18.భారత్ లో రాజకీయ పదవులకు వయో పరిమితి ఉందా!**
జ. లేదు
**18.భారత ఎన్నికల సంఘం భవనం పేరు**
జ. నిర్వాచన్ సదన్
**20.జమ్మూ, కాశ్మీర్కు ప్రత్యేక ప్రతి పత్తి నిచ్చే ఆర్టికల్ 370 రద్దు చేశారా!లేదా!**
జ. రద్దు చేశారు
**21.భారత్ లో నిజమైన (వాస్తవ )కార్యనిర్వాహనాధిపతి**
జ. ప్రధాన మంత్రి
**22.భారత్ లోని రాష్ట్రాలలో నామ మాత్రపు అధికారి**
జ. గవర్నర్
**23. 2024 లో ఎంత మందికి పద్మవిభూషన్ ఇచ్చారు**
జ. ఐదు మందికి
**24. పోక్సో చట్టం అంటే?**
జ. లైంగిక నేరాల నుంచి పిల్లలను రక్షించడానికి ఉద్దేశించిన చట్టం
**25. 'సుమోటో ' అంటే?**
జ. తనంత తాను అని అర్థం
**26. మొదటి లోక్‌సభ లో మహిళా యం. పి. లు**
జ. 22 మంది
**27.ప్రస్తుత లోక్ సభలో మహిళా యం. పి. లు**
జ. 81
**28. ప్రస్తుత రాజ్య సభలో మహిళలు**
జ. 29
**29. మహిళా బిల్లు ఆమోదిం చారా, లేదా?**
జ. ఆమోదించ లేదు



కనుమ ఎల్లారెడ్డి, అధ్యాపకులు
ఆస్టిన్, టెక్సస్ స్టేట్, అమెరికా

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారంతరువాయి...)

**ప్రాక్టీస్ బిట్స్ :**

**2. నాబార్డ్ యొక్క పూర్తి రూపము :**

ఎ. నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ & రోడ్ ట్రాన్స్‌పోర్టేషన్

బి. నేషనల్ బ్యాంక్ ఫర్ ఏరోనాటిక్స్ & రాడార్ డెవలప్‌మెంట్

సి. నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ & రూరల్ డెవలప్‌మెంట్

డి. నేషనల్ బిజినెస్ ఫర్ అకౌంటింగ్ & రూరల్ డెవలప్‌మెంట్.

జవాబు : సి

**వివరణ :**

- జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ & రూరల్ డెవలప్‌మెంట్ - నాబార్డ్)
- శివరామన్ కమిటీ సిఫార్సు మేరకు 1982 జులై 12న నాబార్డ్‌ను స్థాపించారు. గ్రామీణ రంగానికి కావలసిన పరపతి అందించి పరపతి సరఫరాలో ఎదురయ్యే సమస్యలపై శ్రద్ధ వహించడానికి గాను నాబార్డ్‌ను స్థాపించారు.
- ఈ బ్యాంక్ ప్రత్యక్షంగా గ్రామీణ ప్రజలతో వ్యవహరించదు. సహకార బ్యాంకులకు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు మరియు స్వయం సహాయక బృందాలకు గ్రాంట్లు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.
- గ్రామీణ శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేసారు.
- నాబార్డ్ యొక్క విధులు క్రింది విధంగా ఉన్నాయి.
  1. ప్రచారం మరియు అభివృద్ధి
  2. ఫైనాన్సింగ్, రీఫైనాన్సింగ్
  3. ప్రణాళిక, పర్యవేక్షణ మొదలైనవి.

**నాబార్డ్ దృష్టి సారించిన అంశాలు :**

- సుస్థిర వ్యవసాయాభివృద్ధి,చిన్న తరహా పరిశ్రమలు, కుటీర మరియు గ్రామ పరిశ్రమలు, హస్త కళలు, గ్రామీణ చేతి పనులు, గ్రామ ప్రాంతాలలో ఆర్థిక కార్య కలాపాలు.
- గ్రామీణ అవస్థాపనా సౌకర్యాల అభివృద్ధికి రుణ సౌకర్యం అందించటం
- ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకుల కార్యకలాపాలను తనిఖీ చేయటం, అభివృద్ధి చర్యల్లో అన్ని సంస్థలు చేస్తున్న విత్త సహాయ పనులను సమన్వయం చేయటం.
- రైతు క్లబ్బుల ద్వారా సాంకేతిక విజ్ఞానాన్ని బదిలీ చేసే పనులకు సహాయం అందించటం.

**పునర్విత్త చెల్లింపులు :**

- నాబార్డ్, గ్రామీణ అవస్థాపనా అభివృద్ధి నిధి, రైతుల పరపతి కార్డుల పథకం, నీటి ఉత్పత్తి స్థాన అభివృద్ధి పథకం, రైతు క్లబ్బులు లాంటి ఎన్నో పథకాలను రూపొందించి శక్తివంతమైన పాత్రను పోషిస్తూ దేశంలో గ్రామీణ పరపతి సౌకర్యాలను పటిష్టం చేస్తోంది.

**3. రాజస్థాన్ ఫైనాన్షియల్ కార్పోరేషన్ ఏ సంవత్సరంలో స్థాపించబడింది?**

ఎ. 1958 బి. 1959 సి. 1955 డి. 1956

జవాబు : సి

- రాజస్థాన్ ఫైనాన్షియల్ కార్పోరేషన్ (ఆర్ఎఫ్‌సి) ఎస్ఎఫ్‌సిల చట్టం 1951 ప్రకారం జనవరి 17, 1955లో స్థాపించబడింది. దీని ప్రధాన కార్యాలయం జైపూర్‌లో ఉంది. రాజస్థాన్‌లోని 33 జిల్లాలలో 37 శాఖలు మరియు 5 ఉప కార్యాలయాలను కలిగి ఉంది.
- రాష్ట్రంలోని చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు దీర్ఘకాలిక ఆర్థిక సహాయాన్ని అందించడం దీని ముఖ్య విధి.

**4. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌కు ఈ క్రింది వానిలో ఏది మంచి ఉదాహరణ**

ఎ. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సి. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్

డి. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్

జవాబు : డి

- నాన్ - బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) అనేది కంపెనీల చట్టం 1956 కింద నమోదు చేయబడిన సంస్థ. ఇది బ్యాంకింగ్ లైసెన్స్ లేని లేదా జాతీయ, అంతర్జాతీయ బ్యాంకింగ్ అడ్మినిస్ట్రేటివ్ బాడీచే పర్యవేక్షించబడని ఆర్థిక సంస్థ.
- ఇది ఋణాలు, అడ్వాన్సులు, షేర్లు, స్టాక్‌లు, డిబెంచర్లు, ప్రభుత్వం లేదా స్థానిక అధికారం ద్వారా జారీ చేయబడినది.
- ఎల్ఐసి, పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మొదలైనవి కొన్ని దేశంలోని ఎన్‌బిఎఫ్‌సిలు.

**5. ఈ క్రింది వానిలో వాణిజ్య బ్యాంకు ఏది?**

ఎ. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

బి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సి. సహకార బ్యాంకులు

డి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జవాబు : డి

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక వాణిజ్య బ్యాంకు. ఇది జులై 1, 1955లో స్థాపించబడినది. దీని ప్రధాన కార్యాలయం ముంబైలో ఉంది.
- కమర్షియల్ బ్యాంక్ అనేది డిపాజిట్లను అంగీకరించే ఆర్థిక సంస్థ. తనిఖీ, సేవింగ్స్ ఖాతా సేవలు మరియు రుణాలను అందిస్తుంది.

**6. క్రింది వాటిలో ఏది సెంట్రల్ బ్యాంక్ బాధ్యత కాదు?**

# పారిశ్రామిక రంగం

ఎ. ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందించడం

బి. ప్రభుత్వానికి ఆర్థిక సహాయం

సి. వాణిజ్య బ్యాంకులకు ఋణ సహాయం

డి. ప్రభుత్వానికి బ్యాంకింగ్ సౌకర్యాలు అందించడం

జవాబు : ఎ

- సెంట్రల్ బ్యాంక్ వాస్తవానికి సాధారణ ప్రజలకు ఆర్థిక సేవలను అందించదు. ఇది ప్రభుత్వ మరియు ప్రయివేటు బ్యాంకులకు బ్యాంకింగ్ సేవలను అందిస్తుంది.

**7. భారతదేశంలో బ్యాంకింగ్ మరియు ద్రవ్యవ్యవస్థకు ఏ బ్యాంకు బాధ్యత వహిస్తుంది?**

ఎ. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బి. ఐఎమ్ఎఫ్

సి. ప్రపంచ బ్యాంక్ డి. ఐసిఐసిఐ

జవాబు : ఎ

- కేంద్రబ్యాంకును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంటారు. దీనికి బ్యాంకింగ్ మరియు ద్రవ్యవ్యవస్థలను నియంత్రించే అధికారం ఉంటుంది.

**8. భారతదేశంలో మొదటి జనపనార మిల్లు ఏ రాష్ట్రంలో స్థాపించబడినది?**

ఎ. పశ్చిమ బెంగాల్ బి. బీహార్

సి. అస్సాం డి. ఒడిషా

జవాబు : ఎ

- వివరణ : మొట్టమొదటి జనపనార మిల్లును రిష్రా నగరం (పశ్చిమబెంగాల్)లో 1855లో స్థాపించారు. ముడి జనపనార లభ్యత మరియు కోల్‌కతా మరియు హౌరా ఓడరేవులకు సమీపంగా ఉండడం వలన ఈ రాష్ట్రంలో జనపనార పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందినది.

**9. ఏ చట్టం క్రింద యస్ఐడిసిలు స్థాపించబడ్డాయి?**

ఎ. కంపెనీల చట్టం 1955

బి. కంపెనీల చట్టం 1956

సి. కంపెనీల చట్టం 2013

డి. కంపెనీల చట్టం 2014 జవాబు : బి

**10. యస్ఐడిసిలు మొదట ఎప్పుడు స్థాపించబడ్డాయి?**

ఎ. 1991 బి. 1992 సి. 1995 డి. 1998

జవాబు : సి

**11. కోర్ పరిశ్రమల సూచీలో వివిధ పరిశ్రమలకు సంబంధించి భారితం ఆధారంగా క్రింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. ముడిచమురు | 1. 6.88 |
| బి. సహజవాయువు | 2. 10.33 |
| సి. బొగ్గు | 3. 8.98 |
| డి. పెట్రోలియం రిఫైనరీ | 4. 28.04 |

సరైన సమాధానాన్ని గుర్తించండి

1. ఎ-2,బి-4,సి-1,డి-3
2. ఎ-1,బి-3,సి-2,డి-4
3. ఎ-4,బి-1,సి-3,డి-2
4. ఎ-1,బి-4,సి-2,డి-3

జవాబు : 2

**12. కోర్ పరిశ్రమల సూచీలో అధిక భారితం కలిగి మొదటి రెండు స్థానాల్లో ఉన్న పరిశ్రమలు ఏవి?**

ఎ. విద్యుత్ ఉత్పత్తి మరియు ఎరువులు

బి. బొగ్గు, సహజవాయువు

సి. పెట్రోలియం రిఫైనరీ మరియు విద్యుత్ ఉత్పత్తి

డి. బొగ్గు మరియు ఉక్కు

జవాబు : సి

**13. క్రింది పరిశ్రమలలో మహారత్న హోదా కలిగిన పరిశ్రమలు ఏవి?**

ఎ. బిహెచ్ఇఎల్ బి. బిపిసిఎల్

సి. హెచ్‌పిసిఎల్ డి. ఎన్‌టిపిసి

సరైన సమాధానాన్ని గుర్తించుము

1. ఎ మరియు డి 2. బి మరియు సి
3. ఎ,సి మరియు డి 4. పైవన్నీ సరైనవే

జవాబు : 4

**14. కింది వానిలో నవరత్న హోదా కలిగిన పరిశ్రమలు ఏవి?**

ఎ. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్

బి. కోల్ ఇండియా లిమిటెడ్

సి. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

డి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్

సరైన సమాధానాన్ని గుర్తించుము

1. సి మరియు డి 2. డి మాత్రమే సరైనది
3. ఎ,బి,సి 4. పైవన్నీ సరైనవే

జవాబు : 2

**15. ఈ క్రింది వాటిని జతపరచండి**

ఎ. ఎమ్ఆర్‌టిపి చట్టం - 1969 — 1. శ్యాం ప్రసాద్ ముఖర్జీ

బి. పోటీ చట్టం - 2002 — 2. ఎస్.వి.ఎస్. రాఘవన్ కమిటీ

సి. పారిశ్రామిక అభివృద్ధి నిర్వహణ చట్టం — 3. హజారీ కమిటీ

డి. పారిశ్రామిక తీర్మానం - 1948 — 4. దత్ కమిటీ

సరియైన సమాధానాన్ని గుర్తించుము

1. ఎ-3, బి-1, సి-4, డి-2
2. ఎ-4, బి-1, సి-2, డి-3
3. ఎ-4, బి-2, సి-3, డి-1
4. ఎ-1, బి-4, సి-3, డి-2

జవాబు : 3

**16. ఆరవ ఆర్థిక గణన ప్రకారం పరిశ్రమల స్థాపన, ఉపాధిని కల్పించడంలో మొదటి స్థానంలో ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం ఈ క్రింది వానిలో ఏది?**

ఎ. ఢిల్లీ బి. అండమాన్ నికోబార్ దీవులు

సి. చండీఘడ్ డి. పాండిచ్చేరి

జవాబు : ఎ

**17. కింది అంశాలను జతపరుచుము**

| అంశం | కమిటీ |
|---|---|
| ఎ. చిన్నతరహా పరిశ్రమలు | 1. మీరా సేథ్ కమిటీ |
| బి. చేనేత పరిశ్రమల అభివృద్ధి | 2. జి.వి. రామకృష్ణ కమిటీ |
| సి. పెట్టుబడుల ఉపసంహరణ | 3. ఓంకార్ గోస్వామి కమిటీ |
| డి. ఖాయిలాపడ్డ పరిశ్రమలు | 4. అబిద్ హుస్సేన్ కమిటీ |

సరైన సమాధానాన్ని గుర్తించుము

1. ఎ-4, బి-1, సి-2, డి-3
2. ఎ-1, బి-4, సి-3, డి-2
3. ఎ-4, బి-2, సి-1, డి-3
4. ఎ-3, బి-1, సి-4, డి-2

జవాబు : 1

**18. భారత్‌లో ఏ నగరాన్ని సిలికాన్ సిటీ అంటారు?**

ఎ. ముంబాయి బి. ఢిల్లీ

సి. పూణే డి. బెంగుళూరు

జవాబు : డి

**19. ఈ క్రింది వాటిని జతపరచండి**

ఎ. రూర్కేలా ఇనుము - ఉక్కు పరిశ్రమ — 1. ఒడిశా

బి. దుర్గాపూర్ ఇనుము - ఉక్కు పరిశ్రమ — 2. జార్ఖండ్

సి. భిలాయి ఇనుము-ఉక్కు పరిశ్రమ — 3. పశ్చిమ బెంగాల్

డి. బొకారో ఇనుము-ఉక్కు పరిశ్రమ — 4. ఛత్తీస్‌ఘడ్

సరైన సమాధానాన్ని గుర్తించుము :

1. ఎ-1, బి-3, సి-4, డి-2
2. ఎ-3, బి-1, సి-4, డి-2
3. ఎ-1, బి-4, సి-3, డి-2
4. ఎ-4, బి-2, సి-1, డి-3

జవాబు : 1

**20. ఎన్ఎస్ఎస్ఓ వారి 73వ రౌండ్ నివేదిక ప్రకారం భారతదేశంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల స్థాపనలో మొదటి మూడు స్థానాల్లో ఉన్న రాష్ట్రాలు ఈ క్రింది వానిలో**

ఎ. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక

బి. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, తమిళనాడు

సి. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్

డి. కర్ణాటక, కేరళ, ఒడిశా

జవాబు : బి

**21. ఈ క్రింది వాటిని జతపరుచుము :**

ఎ. భారతదేశంలో మొదటి ప్రభుత్వరంగ ఇనుము-ఉక్కు పరిశ్రమ — 1. టాటా ఇనుము-ఉక్కు పరిశ్రమ

బి. ప్రయివేటు రంగంలోని అతిపెద్ద ఇనుము-ఉక్కు పరిశ్రమ — 2. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్

సి. అత్యంత నాణ్యమైన ఇనుము-ఉక్కును ఉత్పత్తి చేసే పరిశ్రమ — 3. విశ్వేశ్వరయ్య ఇనుము-ఉక్కు పరిశ్రమ

డి. దేశంలోని అతిపెద్ద ఉక్కు కర్మాగారం — 4. బొకారో ఇనుము-ఉక్కు పరిశ్రమ

సరైన సమాధానాన్ని గుర్తించుము

1. ఎ-2, బి-4, సి-1, డి-3
2. ఎ-4, బి-1, సి-3, డి-2
3. ఎ-3, బి-1, సి-2, డి-4
4. ఎ-1, బి-3, సి-4, డి-2

జవాబు : 3



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

### ఏప్రిల్ 15 - 21

- ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ వ్యాఖ్యలపై అగ్రరాజ్యం అమెరికా తాజాగా స్పందించింది. మస్క్ ప్రకటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ స్పందిస్తూ భద్రతా మండలి సహా ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థల్లో సంస్కరణలకు అమెరికా అనుకూలమేనని తెలిపారు. ఐరాసలో సంస్కరణలపై అధ్యక్షుడు బైడెన్ గతంలో ప్రస్తావించారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూమ్మీద అత్యధిక జనాభా కలిగిన దేశమైన భారత్‌కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేకపోవడం హాస్యాస్పదంగా ఉందని, ఈ మేరకు ఐరాస, దాని అనుబంధ సంస్థల్లో మార్పులు అవసరమనీ ఎలాన్ మస్క్ గతంలో అన్నారు.
- రొమ్ము క్యాన్సర్ కారణంగా 2040 నాటికి ఏటా 10 లక్షల మరణాలు సంభవించే ప్రమాదం ఉన్నదని న్యూ లాన్సెట్ కమిషన్ వెల్లడించింది.
- 'స్కైట్రాక్స్' వరల్డ్ బెస్ట్ ఎయిర్‌పోర్ట్స్ జాబితాలో ఖతార్ రాజధాని దోహాలోని 'హమద్' ఎయిర్‌పోర్ట్ 2024 సంవత్సరానికి గాను 'ప్రపంచ ఉత్తమ విమానాశ్రయం' గా నిలిచింది. సింగపూర్‌లోని చాంజీ ఎయిర్‌పోర్టు 2వ స్థానం సాధించింది.
- సంయమనం పాటించాలన్న ఐక్యరాజ్యసమితి, అమెరికా సూచనలను బేఖాతరు చేస్తూ ఇజ్రాయెల్, ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరం పై ప్రతీకార దాడి చేసింది.
- భారీ వర్షాలు వరదలు కారణంగా దుబాయ్ మొత్తం స్తంభించిపోయింది. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయ రన్‌వేపై మోకాళ్లలోతులో నీరు ఉండటంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.
- భారీ వర్షాలు, వరదలతో దుబాయ్ అతలాకుతలం కావడానికి వాతావరణ మార్పులే కారణమని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడ్డారు.
- ప్రతిష్ఠాత్మక టైమ్ మ్యాగజైన్ అత్యంత 100 మంది ప్రభావశీలుర జాబితా–2024లో భారత దేశానికి చెందిన పలువురు ప్రముఖులు చోటు దక్కించుకొన్నారు. వీరిలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, బాలీవుడ్ నటి ఆలియా భట్, ఒలింపియన్ రెజ్లర్ సాక్షి మాలిక్, నటుడు దేవ్ పటేల్ తదితరులు ఉన్నారు. అజయ్‌బంగా ప్రపంచ బ్యాంక్‌కు అధ్యక్షుడైన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని సాక్షి మాలిక్ సీనియర్ రెజ్లర్లతో కలిసి ధర్నా నిర్వహించి వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.
- పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో సభ్యురాలిగా బెనజిర్ భుట్టో కూతురు అసీఫా భుట్టో జర్దారి ప్రమాణ స్వీకారంచేశారు.
- 2023లో ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే టాప్ టెన్ ఎయిర్ పోర్ట్స్ జాబితాను ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ విడుదల చేసింది. ఈ జాబితాలో అమెరికాలో గల అట్లాంటా ఎయిర్ పోర్ట్ తొలి స్థానం దక్కించుకుంది. ఆ తర్వాత దుబాయ్, డల్లాస్/ పోర్ట్ వర్త్, లండన్, యుకే, టోక్యో, జపాన్, డెన్వార్ అమెరికా, ఇస్తాంబుల్– టర్కీ, లాస్ ఏంజెల్స్, చికాగో వరసగా ఉన్నాయి. రద్దీగా ఉండే ఎయిర్‌పోర్ట్స్ జాబితాలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ పదో స్థానంలో నిలిచింది.
- టిక్‌టాక్ స్టార్ కైల్ మారిసా రోత్ (36) మృతిచెందారు.
- సింగపూర్‌ను దాదాపు 20 ఏళ్లుగా పాలిస్తున్న ప్రధాని లీ సీన్ లూంగ్ (72) మేలో పదవి నుంచి వైదొలగబోతున్నట్టు ప్రకటించారు.
- ఉక్రెయిన్‌లోని చెర్నివ్ నగరంపై రష్యా క్షిపణులను ప్రయోగించింది. అవి ఎనిమిది అంతస్తుల భవనంపై పడటంతో 17 మంది మృతిచెందారు.
- పాకిస్థానీ మహిళ జీనత్ వహీద్ (27) ఆరుగురు బిడ్డలకు జన్మనిచ్చారు. వీరిలో నలుగురు బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు.
- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు నాయకత్వం లోని 'పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్' (పీఎన్‌సీ) మాల్దీవులు పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 93 స్థానాలున్న మాల్దీవులు పార్లమెంట్ (మజ్లిస్)కు జరిగిన ఎన్నికలలో ప్రకటించిన 86 స్థానాల్లో 66 స్థానాల్ని పీఎన్‌సీ కైవసం చేసుకుంది.
- పాకిస్థాన్‌కు రహస్యంగా బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీ అందజేసిన మూడు చైనీస్ కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించింది. జియాన్ లాంగ్డే టెక్నాలజీ డెవలప్మెంట్, తియాంజిన్ క్రియేటివ్ సోర్స్ ఇంటర్నేషనల్ ట్రేడ్, గ్రాన్‌పెక్ట్ కంపెనీ లిమిటెడ్‌తో పాటు బెలారస్‌కు చెందిన మిన్స్క్ వీల్ ట్రాక్టర్ కంపెనీపై ఆంక్షలు విధించారు. లాంగ్ రేంజ్ మిస్సైల్ టెక్నాలజీని కూడా పాక్‌కు ఇచ్చినట్లు చైనా కంపెనీలపై ఆరోపణలు ఉన్నాయి.
- క్రైస్తవం, ఇస్లాం, జుడాయిజం కలయికతో కొత్త మతాన్ని ఏర్పాటు చేశారు. దీనికి 'అబ్రహామిక్'గా నామకరణం చేశారు.






## జాతీయం

### ఏప్రిల్ 15 - 21

- అధిక జనాభా ద్వారా కలిగే ప్రయోజనాలను భారత్ అందిపుచ్చుకోవడం లేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోవడమే ఇందుకు కారణమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. ఇప్పటికైనా మానవ వనరులను మెరుగుపరచడం, వారి నైపుణ్యాలను పెంచడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీలో జరిగిన ఓ సదస్సులో ఆయన పేర్కొన్నారు.
- యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) నివేదిక ప్రకారం ప్రస్తుతం భారత దేశ జనాభా 144 కోట్లు. ఇందులో 0 నుండి 14 ఏళ్ల వయస్సులో ఉన్నవారు 24 శాతం మంది ఉన్నట్టు నివేదిక పేర్కొన్నది. దేశ జనాభాలో 10 నుండి 19 ఏండ్ల మధ్యనున్న వారు 17 శాతం మంది ఉండగా.. 10 నుండి 24 ఏండ్ల మధ్య ఉన్న వారు 68 శాతం ఉన్నారు. 2021లో నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 121 కోట్లు. ప్రసవ సమయంలో శిశు మరణాలు సంఖ్య బాగా తగ్గినట్టు నివేదిక వెల్లడించింది. సీనియర్ సిటిజన్లు 7 శాతం ఉన్నారు. పురుషుల ఆయుర్దాయం 71 సంవత్సరాలు, స్త్రీల ఆయుర్దాయం 74 సంవత్సరాలు అని యూఎన్ఎఫ్‌పీఏ తెలిపింది. 2006-2023 మధ్య కాలంలో భారత్‌లో బాల్య వివాహాలు 23 శాతమని నివేదిక తేల్చింది. పీఎల్ఓఎస్ గ్లోబల్ పబ్లిక్ హెల్త్ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 640 జిల్లాల్లో ప్రసవానంతర మరణాల నిష్పత్తి లక్ష జననాలకు 70 కంటే తక్కువగా నమోదైంది.
- ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ అడవుల్లో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 29 మంది మావోయిస్టులు మృతి చెందారు.
- 'స్కైట్రాక్స్' వరల్డ్ బెస్ట్ ఎయిర్‌పోర్ట్స్ జాబితాలో 2024 సంవత్సరానికి గాను టాప్–100లో భారత్ నుంచి హైదరాబాద్(61వ ర్యాంక్), ఢిల్లీ, బెంగళూరు, ముంబయి విమానాశ్రయాలకు స్థానం దక్కింది.



- అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరామనవమి రోజున బాలరాముడి నుదుటిపై 'సూర్య తిలకం'లా సూర్య కిరణాలు ప్రసరించాయి.
- రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) నిర్వహించిన ఇండిజెనస్ టెక్నాలజీ క్రూయిజ్ మిస్సైల్ (ఐటీసీఎం) పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ పరీక్షను నిర్వహించారు. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ క్షిపణిని తయారు చేశారు. బెంగుళూరుకు చెందిన గ్యాస్ టర్బైన్ రీసర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ ఈ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది.
- 2023లో ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే టాప్ టెన్ ఎయిర్ పోర్ట్స్ జాబితా లో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ పదో స్థానంలో నిలిచింది. ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ వెల్లడించిన నివేదిక ప్రకారం. 2023లో ఢిల్లీ ఎయిర్ పోర్టులో 7 కోట్లా 22 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. 2023లో అంతర్జాతీయంగా ప్రయాణించిన మొత్తం ప్రయాణికుల సంఖ్య దాదాపుగా 850 కోట్లుగా ఉన్నట్లు ఏసీఐ పేర్కొంది.
- ఉగ్రవాదులను హతమార్చేందుకు సరిహద్దులు దాటేందుకు సైతం వెనుకాడబోమని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ప్రకటించటం పై అమెరికా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ స్పందిచారు. భారత్, పాకిస్తాన్ గొడవతో తమకు సంబంధం లేదని, తాము జోక్యం చేసుకోమనీ, ఆ రెండు దేశాలే చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.
- భారత నౌకాదళ తదుపరి చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠిని నియమించారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ నేవీ స్టాఫ్‌గా పనిచేస్తున్న త్రిపాఠి, వైస్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ స్థానంలో ఏప్రిల్ 30న బాధ్యతలు స్వీకరించనున్నారు.
- 'భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సాధికారిక సంస్థ' (ఐఆర్‌డీఏఐ) ఆరోగ్య బీమా పథకాలకు ప్రస్తుతం ఉన్న 65 ఏళ్ల వయో పరిమితిని తొలగించింది. తద్వారా ఇకపై 65 ఏళ్లకు పైబడిన వారు కూడా ఆరోగ్య బీమా చేసుకోవటానికి వీలవుతుంది. ఏప్రిల్ 1 నుంచే ఈ కొత్త నిర్ణయం అమల్లోకి వస్తుంది. ఫలితంగా ఇకపై అన్ని వయసుల వారికి సరిపోయే ఆరోగ్య బీమా పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలు తీసుకొస్తాయి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు దీని వల్ల ప్రయోజనం కలుగుతుంది.
- 2026 నాటికి అమెరికన్ కంపెనీ ఆర్చర్ ఏవియేషన్ భాగస్వామ్యంతో భారత్‌లో ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది.
- కేరళలో అలప్పుజా జిల్లాలో 'బర్డ్ ఫ్లూ' వైరస్ వ్యాప్తి కలకలం రేపుతున్నది.
- దొంగతనాలు, మోసాలు, ఆర్థిక నేరాలకు పాల్పడుతూ 'ఇండియన్ చార్లెస్ శోభరాజ్'గా ముద్రపడిన ధనిరామ్ మిట్టల్ (85) మరణించాడు.

## రాష్ట్రీయం

- మైగ్రేన్‌తో బాధపడుతున్న మారిషస్‌కు చెందిన 24 ఏళ్ల మహిళకు హైదరాబాద్ ఏఐజీ డాక్టర్లు పేస్‌మేకర్ వలే పనిచేసే న్యూరో స్టిమ్యులేటర్ ఇంప్లాంట్ ద్వారా విజయవంతంగా చికిత్స చేశారు. సాధారణంగా ఈ న్యూరో స్టిమ్యులేటర్ చికిత్సను దీర్ఘకాలిక వెన్నునొప్పులు, డయాబెటిక్ న్యూరోపతి వల్ల కలిగే నొప్పులు, ప్రమాదంలో కాళ్లు పడిపోయిన రోగులకు వినియోగిస్తుంటారు.




- త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు నిర్ణయించాయి. ఈ మేరకు అంతర్రాష్ట్ర ఎన్నికల సంబంధిత అంశాలపై తెలంగాణ సచివాలయంలో సమన్వయ సమావేశం జరిగింది.
- ఏపీలో జరుగనున్న ఎన్నికలకు అన్ని చర్యలు తీసుకున్నామని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు గాను రాష్ట్రవ్యాప్తంగా 3.3 లక్షల మంది, మరో 2.23 లక్షల మంది పోలీసు బలగాలతో కలుపుకుని మొత్తం 5.26 లక్షల మందితో ఎన్నికలను నిర్వహించనున్నామని పేర్కొన్నారు.
- ఓటర్లకు తాయిలాలు లేదా ఉచితాలపై రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం తేవడం కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం ఓ శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) మాజీ గవర్నర్ డీ సుబ్బారావు అన్నారు. ఈ పథకాల వల్ల కలిగే లాభనష్టాల గురించి ప్రజలకు మరింత అవగాహన కలిగించాలని చెప్పారు.

## క్రీడలు

- భారత యువ సంచలనం గుకేశ్ ఫిడే క్యాండిడేట్స్ టోర్నీలో విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. దీంతో 17 ఏళ్లకే ప్రతిష్టాత్మక టోర్నీ టైటిల్ దక్కించుకున్న అతిపిన్న వయస్కుడిగా రికార్డుల్లో కెక్కాడు. ప్రపంచ చాంపియన్ టైటిల్ పోరుకు అర్హత సాధించిన రెండో భారతీయుడిగా నిలిచాడు. క్లాసికల్ వరల్డ్ చాంపియన్‌షిప్ ఫైనల్‌లో చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లిరెన్‌తో తలపడనున్నాడు. గతంలో ఈ టోర్నీకి భారత గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ క్వాలిఫై అయ్యారు.
- దక్షిణ కొరియాలోని చుంగ్జు వేదికగా జరుగుతున్న 2024 వరల్డ్ ఆసియన్ అండ్ ఒషియానియన్ ఒలింపిక్ క్వాలిఫికేషన్‌లో భాగంగా భారత ఆర్మీకి చెందిన 25 ఏళ్ల బాల్రాజు పన్వర్ 2000 మీటర్ల పురుషుల సింగిల్స్ ఈవెంట్‌లో విజయం సాధించి భారత్‌కు రోయింగ్‌లో తొలి బెర్తు ఖాయం చేశాడు.
- భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్‌కు ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తు దక్కింది.
- ఢిల్లీ క్యాపిటల్స్ యువ క్రికెటర్ జేక్ ఫ్రేజర్ మెక్ గుర్క్ 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి ఈ సీజన్‌లో వేగవంతమైన హాఫ్ సెంచరీ తో చరిత్ర సృష్టించాడు.
- పారిస్ ఒలింపిక్స్‌కు ముందు విశ్వక్రీడల పుట్టినిల్లు అయిన గ్రీస్‌లోని ఒలింపియాలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అట్టహాసంగా ఆరంభమైంది.
- మహిళల వన్డే క్రికెట్‌లో శ్రీలంక క్రికెటర్ చమరీ ఆటపట్టు దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 139 బంతుల్లో 195 నాటౌట్ (26ఫోర్లు, 5 సిక్సులు) పరుగులు చేసింది.

